# కేవీ విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మంగళవారం వలసపాలక లోని కేంద్రీయ విద్యాలయంలో అస్వస్థతకు లోనైన విద్యార్థులందరూ కోలుకుని, నిలకడైన ఆరోగ్యంతో సురక్షితంగా ఉన్నారని కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలియజేశారు.

మంగళవారం ఉదయం కాకినాడ రూరల్ మండలం వలసపాకల లోని కేంద్రీయ విద్యాలయంలో 5, 6 తరగతులు చదువుతున్న 18 మంది విద్యార్థులు ఊపిరి ఆడక పోవడం, ఛాతీలో మంట లక్షణాలతో కూడి అస్వస్థతకు లోను కావడంతో, జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై వారందరినీ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి హుటాహుటిన తరలించి వైద్య సహాయం అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కాకినాడ ఎంపి వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు,సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఎటువంటి ఆందోళన చెందవద్దని, వారందరూ పూర్తి స్వస్థత పొందేవరకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా హాజరైన మీడియాతో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9-30 గంటలకు తరగతులకు హాజరైన 5, 6, 7 తరగతుల విద్యార్థులు తమకు ఊపిరి ఆడటం లేదని, గుండెల్లో మంటగా ఉందని తెలియజేయడంతో వారందరినీ ఉపాధ్యాయులు ఆరుబయట వెంటిలేటెడ్ ప్రదేశానికి తరలించారని, తీవ్ర అస్వస్థతకు లోనైన 18 మంది వెంటనే 108 అంబులెన్స్ లలో కాకినాడ జిజిహెచ్ కు తరలించి తక్షణ వైద్య సహాయం అందించడం జరిగిందన్నారు. 5వ తరగతి విద్యార్థులు ముగ్గురు, 6వ తరగతి విద్యార్థులు ఎనిమిది మంది, 7వ తరగతి విద్యార్థులు ఏడుగురు ఈ అస్వస్థతకు గురైయ్యారన్నారు. చికిత్స పొందుతున్న 18 మంది తిరిగ కోలుకున్నారని, వారి ఆరోగ్యానికి ఎటువంటి భయం లేదని ఆసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. అందరి బిపి, ఆక్సిజన్ లెవల్స్ సాధారణ స్థాయిలో ఉన్నాయని ఎవరికీ ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారన్నారు. విద్యార్థుల అస్వస్థతకు కారణాలు ఇంకా ఇదమిద్ధంగా నిర్ధారణ కాలేదని, సమాచార అందిన వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫాక్టరీస్, అగ్నిమాపక అధికారులను కేంద్రీయ విద్యాలయానికి పంపి ప్రాథమిక విచారణ నిర్వహించడం జరిగిందని, తరగతి గదులు, పాఠశాల ప్రాంగణాల్లో ఎటువంటి రసాయినిక, విష వాయువుల ఉనికి లేదని విచారణ బృంద తెలిపిందన్నారు. పాఠశాల పరిశ్రమలకు దూరంగా, జన నివాసాల మధ్యలో ఉందని, ఆ ప్రాంతంలో కలుషిత వాయువు ప్రభావం ఉన్నట్లు పరిసర ప్రజలెవరూ తెలిజేయలేదన్నారు. విద్యార్థుల అస్వస్థతకు కారణాలను నిర్ధారించేందుకు వైద్యులు, ఫుడ్ కంట్రోలర్, ప్యాక్టరీస్, పొల్యూషన్ బోర్డు అధికారులు సభ్యులుగా ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేశామని, 24 గంటలలో నివేదిక అందజేయాలని ఈ కమిటీని కోరామన్నారు. అలాగే విద్యార్థుల బ్లడ్ శాంపిళ్లను, పాఠశాలలోని త్రాగునీరు శాంపిళ్లను లాబొరేటరీకి పంపామని, ఈ పరీక్షలలో వారి అస్వస్థతకు కారణాలను విశ్లేషించడం జరుగుతుందన్నారు.

కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల అస్వస్థత సమాచరం అందిన వెంటనే జిల్లా యంత్రాంగ తక్షణం స్పందించి వైద్య సహాయం అందించిందన్నారు. అలాగే కొంత మంది ప్రచారం చేస్తున్న వందంతులను నమ్మి ఆందోళనకు గురి కాకుండా ధైర్యంగా ఉండి వైద్య సేవలకు తల్లిదండ్రులు సహకరించారన్నారు. భగవంతుడు దయ వల్ల విద్యార్థులు అందరూ క్షేమంగా కొలుకున్నారని, శాంపిల్ పరిక్షలు, విచారణ కమిటీ పరిశీలనలో ఈ సంఘటనకు కారణాలు నిర్ధారణ అవుతాయన్నారు. పిల్లలు పూర్తిగా కోలుకుని, తల్లిదండ్రులు సంతృప్తి చెందే వరకూ జిజిహెచ్ లో ప్రత్యక వార్డులో ఉంచి వైద్య పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందన్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రస్తుతం కాకినాడ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించడం జరుగుతోందని, త్వరలోనే పండూరు సమీపంలోని పి.వెంకటాపురంలో కేటాయించిన 5 ఎకరాల స్థలంలో శాశ్వత భవనాలు నిర్మించ నున్నామని ఎంపి తెలియజేశారు. ఇందుకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తి చేశామని, త్వరలోనే భూమి స్వాధీనం చేసుకుని పనులు 15 నుండి 20 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించ నున్నట్లు నిన్ననే కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ లోని కేంద్రీయ విద్యాలయ కమీషనరేట్ నుండి తనకు తెలియజేశారని ఎంపి తెలిపారు. ఈ లోపున ప్రస్తుతం విద్యాలయం నడుస్తున్న కాకినాడ పబ్లిక్ స్కూల్లో తరగతి గదుల ఇబ్బంది లేకుండా అదనపు తరగతి గదులు కూడా నిర్మిస్తామని తెలిపారు.

**విషవాయువులు విడుదలైనట్లు వస్తున్న వదంతులలో నిజం లేదు.: కురసాల కన్నబాబు.**

కాకినాడ గ్రామీణ మండలం వలసపాకల గ్రామంలో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల అస్వస్థతకు కారణం విషవాయువులు కాదని..... ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీల నుంచి విషవాయువు ఎక్కడ విడుదల కాలేదని కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబు తెలిపారు. ఈ సంఘటనలో మంగళవారం ఉదయం నుంచి కేవలం భయాందోళనలు సృష్టించేందుకు కొంత మంది చేస్తున్న రకరకాల వదంతుల్లో ఏమాత్రం నిజం లేదని ప్రాథమికంగా విచారణలో తేలిందన్నారు. 418 విద్యార్థులు ఉన్న కేంద్రీయ విద్యాలయంలో కేవలం ఆరు, ఏడు తరగతులలో ఉన్న 18 మంది విద్యార్థులకు మాత్రమే అస్వస్థతకు గురయ్యారని ఆయన తెలిపారు. కాకినాడ గ్రామీణ మండలం వలసపాకల గ్రామంలో ఉన్న కేంద్రీయ విద్యాలయం పరిశ్రమలకు చాలా దూరంగా ఉందని ముఖ్యంగా సూర్యపేటకు దగ్గర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నియమించిన కమిటీ సభ్యులు అంతా పరిశీలించి వాస్తవ విషయాన్ని నిర్ధారించడం జరుగుతుందన్నారు. జీజీహెచ్ లో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థులు అందరితో మాట్లాడటం జరిగిందని వీరందరూ కొరకు ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి 24 గంటల పాటు పరిశీలనలో ఉంచడానికి అవసరమైన ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ నగర మేయర్ సుంకర శివప్రసన్న, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.పి.వెంకటబుద్ధా, ఆర్ఎంఓ డా.అనిత, డిఎంహెచ్ఓ డా. ఆర్.రమేష్, డిఈఓ డి.సుభద్ర, వైద్యాధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు చేపట్టాలి

ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అధికారులందరూ ముందుగా రావాలన్నారు.

త్వరలో ఒక మండలంను ఒక యూనిట్ గా జిల్లా కలక్టర్ తో పాటు జిల్లా అధికారులందరూ రాత్రి బస చేసి ఆ మండలంలో నున్న అన్ని కార్యాలయాలతో పాటు చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వారంలో మూడు రోజుల పాటు క్షేత్ర పరిశీలన చేయాలని సదరు వివరాలను కలక్టర్ కు తెలపాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ కె.యస్.విశ్వాథన్, డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి, విశాఖపట్నం, భీమిలి ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటి తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించండి

మధ్యలో ఆపేసారని, దోమలు అధికంగా వున్నాయని, ఫాగింగ్ చేయించాలని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇచ్చారు. అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు పరిసరాలలో ఉంచరాదని, పూల కుండీలు, మంచినీరు నిల్వలేకుండా చూడాలని, పూల కుండీలు, మంచి నీరు నిల్వలేకుండా చూడాలని, వారంలో ఒక్క రోజైనా శుక్రవారం "డ్రై" డే పాటించాలని స్థానికులకు వివరించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని మలేరియా అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీరు రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, ఎసిపి డి. శ్రీనివాస్, ఎఎంఓహెచ్ డాక్టర్ కిరణ్, ఇతర జివిఎంసి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్న ఆలోచన విశ్వగతిని మార్చివేస్తుంది

ఉపకరిస్తాయన్నారు. ఒక గ్రామీణ నిరక్షరాస్యుడైన వ్యక్తి తయారు చేసిన ఇటుకల తయారీ పరికరం నేడు 8 దేశాలకు ఎగుమతి చేయడం జరిగిందన్నారు. ఆవిష్కరణలు ఎప్పుడైనా, ఎక్కడనుంచయినా రావచ్చునన్నారు.

ఎస్‌టిపిఐ డైరెక్టర్ సి.డి.వి రామ్ ప్రసాద్, సిఎస్‌సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుర్మీత్ సింఘ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఎస్‌సి ఏపి చాప్టర్ చైర్మన్ పంతుల సుధాకర్, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సిఈఓ అనీల్ కుమార్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఇఎస్‌సి సంస్థ ఏయూ ఇన్నోవేషన్ సొసైటీ, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంక్యుబేషన్ సెంటర్‌లతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ఒప్పంద పత్రాలపై సిఓస్‌సి చైర్మన్ సందీప్ నరుల, గుర్మీత్ సింఘ్‌లు, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సిఈఓ అనీల్ కుమార్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు సంతకాలు చేశారు.

### సహకార విధానంపై జాతీయ సంఘం

(ఆగ్రో-ప్రాసెసింగ్) పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, గృహ నిర్మాణం, చేనేత, పరపతి, మార్కెటింగ్ వంటి అనేక రకాల కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నాయి.

కొత్త సహకార మంత్రిత్వ శాఖకు ఇచ్చిన ఆదేశాన్ని నెరవేర్చే ఉద్దేశ్యంతో , 'సహకార్ సే సమృద్ధి' దార్శనికత తోటీ దేశంలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం మరియు అట్టడుగు స్థాయి వరకు దాని విస్తృతిని పెంచడంటీ సహకార ఆధారిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యాలతో కొత్త జాతీయ సహకార విధాన పత్రం రూపొందించబడుతోంది.

# మ్యుటేషన్‌కై వేధిస్తే తహశీల్దార్లపై చర్యలు : కలెక్టర్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మ్యుటేషన్ దరఖాస్తుదారులను వేదిస్తూ పదే పదే తిప్పటం సరికాదని, అంతే కాకుండా విఆర్ఓ లాగిన్‌లో రిజెక్ట్ చేయటం జరుగుతోందని, అటువంటి సందర్భాలలో ఆయా తహసిలదార్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. మంగళవారం కలక్టరేట్ విసి హాల్ నుండి మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, మ్యుటేషన్ దరఖాస్తుదారులకు కుటుంబ సభ్యుల ధృవీకరణ, నోటరీ అఫిడవిట్ లేకుండా సిసిఎల్ఎ సూచనల ప్రకారం మ్యుటేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది తహసిల్దార్లు పట్టించుకోటం లేనందున చాలా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ ను వారితో సమీక్షించి మ్యుటేషన్లు త్వరగా పూర్తీ చేయాలని ఆదేశించారు. 11 మండలాలు తిరిగి విఆర్ఓల పని తీరుపై అసంతృప్తి వ్యక్త పరిచిన సబ్ కలెక్టర్ 15 మంది విఆర్ఓలకు నోటీసులు జారీ చేసామని సబ్ కలెక్టర్ తెలిపారు.

సచివాలయాలలో పెన్షన్ దరఖాస్తులు పెండింగ్ ఉండటంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్త పరుస్తూ సకాలంలో పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22 పెన్షన్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న కొయ్యూరు తహసిల్దార్ గూర్చి ఆరా తీయగా తనకి డిజిటల్ సైన్ కాలేదని తెలిసుకుని, జాయినై నెల దాటినా డిజిటల్ సైన్ లేకుండా ఎం చేస్తున్నారని, మరుసటి వారం విసి నాటికి డిజిటల్ సైన్ తీసుకోకపోతే వివరణ ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదేవిదంగా సచివాలయ సిబ్బందిని తరచూ సమీక్షించాలని, సచివాలయ సిబ్బంది యునిఫారం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ లను ఆదేశించారు.

ప్రతి సచివాలయంకు గడప గడపకు మాన ప్రభుత్వం కింద రూ.20 లక్షలు మంజూరు అయినందున సంబంధిత శాశన సభ్యులుతో చర్చించి ఆయా సచివాలయాల పరిధిలో చేపట్టాల్సిన పనులను అప్లోడ్ చేయాలని, సాంకేతిక, పరిపాలనాపరమైన మంజూరులు పొందాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి డిఆర్ఓ బి. దయానిధి, మండలాల నుండి, ఇటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు రోణంకి గోపాల కృష్ణ, సూరజ్ గనోరే, తహసిల్దార్లు, ఏమ్పిడిఓ లు తదితరులు పాల్గొన్నారు,

# చైనా సిచువాన్‌లో భారీ భూకంపం- 46 మంది మృతి

**బీజింగ్:** చైనా సిచువాన్‌లో సంభవించిన భారీ భూకంపం పెను విధ్వంసం సృష్టించింది. ప్రకృతి ప్రకోపానికి 46 మంది ప్రాణాలు కోల్పోయారు. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 6.8తో ప్రకంపనలు వచ్చాయి. చాలాచోట్ల భవనాలు భవనాలు కూలిపోగా.. పలుచోట్ల చిక్కుకున్న 50వేలమందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సిచువాన్‌లో 6500 రెస్క్యూ టీమ్‌లను, నాలుగు హెలికాప్టర్లను మోహరించారు.దీంతో పాటు 1,100 అగ్నిమాపక దళ బృందాలను రంగంలోకి దింపారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ 50 మిలియన్ యువాన్లను రెస్క్యూ, రిలీఫ్ ఫండ్‌ను విడుదల చేసింది. ప్రాంతీయ ప్రభుత్వం కూడా గంజికి 50 మిలియన్ యువాన్లను కేటాయించింది. భూకంపం కేంద్రంగా ఉన్న లూడింగ్ కౌంటీకి సహా సహాయక సామగ్రిని కేటాయించారు.



2008లో చైనాలో 8.2 తీవ్రతతో భూకంపం సంభవించగా.. 69వేలమందికిపైగా మృత్యువాతపడ్డారు. 18వేల మందికిపైగా మరణించారు.

# విశాఖలో డ్రగ్స్ కలకలం

కంచరపాలెం ముఠాకి చెందిన ఏడుగురి అరెస్ట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో డ్రగ్స్ కలకలం రేగింది. భారీగా మత్తు ట్యాబ్లెట్లు పట్టుబడ్డాయి. కంచరపాలెం ముఠాకి చెందిన ఏడుగురిని అరెస్ట్ చేశారు టాస్క్ ఫోర్స్ పోలీసులు. వారి దగ్గరి నుంచి 8వేల మత్తు ట్యాబ్లెట్లు స్వాధీనం చేసుకు న్నారు. అరెస్ట్ అయిన వారిలో ఒక మహిళ కూడా ఉన్నది. వీటిని ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఇటీవల డ్రగ్స్ వినియోగం పెరిగిపోవడంతో విశాఖలో యాంటీ నార్కొటిక్స్ సెల్ అప్రమత్తమైంది. మత్తు పదార్థాలు గోవా నుంచి హైదరాబాద్ మీదుగా విశాఖ చేరుతున్నట్లుగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు. మత్తు పదార్థాలను రవాణా చేస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతుండటం, దాన్ని తీసుకెళ్లి గోవా వంటి ప్రాంతాల్లో ఎక్స్ చేంజ్ రూపంలో మత్తు బిళ్లలను విశాఖకు తీసుకొస్తున్నారు. గంజాయి సాగు చేసే ప్రాంతాలతో పాటు సరఫరా చేస్తున్న ఏరియాలపై నిఘా పెట్టి ఏడుగుర్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నది. వీరి నుంచి 8 వేల మత్తు ట్యాబ్లె స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు మత్తు ట్యాబ్లెట్లు తీసుకుంటూ పట్టుబడిన వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నప్పటికీ ఫలితం ఉండటం లేదు.మరోవైపు మెడికల్ రిలేటెడ్ డ్రగ్స్ నిల్వను విశాఖ హార్బర్ పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులకు ఒక ఇంటిలో అధిక మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాంగం

బుధవారం 7-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. ద్వాదశి రా. 12.04
నక్షత్రం : ఉత్తరాషాఢ రా. 03.59
వర్జ్యం : రా. 07.36 ల 09.03 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


# ఢిల్లీ లిక్కర్ స్కామ్.. 35 చోట్ల ఈడీ తనిఖీలు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ కొత్త ఎక్సైజ్ విధానంలో అవకతవకలు జరిగిన విషయం తెలిసిందే. ఆ కేసుతో లింకు ఉన్న 35 ప్రదేశాల్లో ఇవాళ ఈడీ తనిఖీలు నిర్వహిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం సిసోడియాను ఈడీ విచారించిన విషయం తెలిసిందే. నిందితుడు సమీర్ మహేంద్రు ఇంట్లోనూ సోదాలు జరుగుతున్నాయి. గురుగ్రామ్, లక్నో, హైదరాబాద్, ముంబై, బెంగుళూరులోనూ ఈడీ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ మాజీ ఎక్సైజ్ కమీషనర్ అరవ గోపీ కృష్ణ ఇంట్లోనూ ఇటీవల ఈడీ సోదాలు చేపట్టింది. కొత్త అబ్కారీ విధానం అమలు జరగకుండా లిక్కర్ మాఫియా అడ్డుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ కేసులో సీబీఐ ఇచ్చిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు మనీ ల్యాండరింగ్ కేసును బుక్ చేసే అవకాశాలు ఉన్నాయి.

# ఆర్య సమాజ్ ఇచ్చే వివాహ సర్టిఫికేట్ చట్టపరంగా చెల్లదు

ఓ కేసులో అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు



**అలహాబాద్:** అలహాబాద్ హైకోర్టు ఓ కేసులో కీలక తీర్పును ఇచ్చింది. పెళ్లి కోసం ఆర్య సమాజ్ ఇచ్చే సర్టిఫికేట్ చట్టపరంగా చెల్లదని హైకోర్టు తెలిపింది. పెళ్లిళ్లు కచ్చితంగా రిజిస్టర్ కావాలన్న నిర్ణయాన్ని కోర్టు వెల్లడించింది. హెబియస్ కార్పస్ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ సౌరబ్ శ్యామ్ శ్యామ్‌శేరి తీర్పునిస్తూ.. ఆర్య సమాజ్ ఇచ్చే మ్యారేజ్ సర్టిఫికేట్లతో కోర్టులకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయని, కానీ వివిధ కేసుల్లో ఆ సర్టిఫికేట్లను కోర్టులు కూడా ప్రశ్నిస్తూనే ఉన్నాయన్నారు. పెళ్లిళ్ల నిర్వహణలో ఆర్య సమాజ్ వ్యవహారశైలి సరిగా లేదని, డాక్యుమెంట్లకు విలువ ఇవ్వడం లేదని కోర్టు పేర్కొన్నది. బోలా సింగ్ అనే వ్యక్తి తన పెళ్లి నిరూపించుకునేందుకు ఆర్య సమాజ్ ఇచ్చిన సర్టిఫికేట్‌ను సమర్పించారు. కానీ వారి పెళ్లి రిజిస్టర్ కాలేదు. అయితే కేవలం సర్టిఫికేట్ ఆధారంగా పెళ్లిని ధ్రువీకరించలేమని కోర్టు తెలిపింది.

# బ్రిటన్ హోం మంత్రి పదవికి ప్రీతి పటేల్ రాజీనామా



**లండన్:** బ్రిటన్ హోం మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రీతి పటేల్ సోమవారం ప్రకటించారు. దేశ ప్రధానిగా లిజ్ ట్రస్ అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజీనామా చేయనున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా ప్రధానిగా ఎన్నికైన లిజ్ ట్రస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించనుండగా.. ప్రస్తుత ప్రధాని బోరిస్ జాన్సన్ ఇవాళ బ్రిటన్ రాణి ఎలిబిబెత్‌కు రాజీనామా లేఖను అందజేయనున్నారు. కన్సర్వేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన లిజ్ ట్రస్‌కు ప్రీతి పటేల్ శుభాకాంక్షలు తెలుపడంతో పాటు మద్దతును అందించనున్నట్లు పేర్కొన్నారు.

# భారత్‌లో తగ్గుముఖం పడుతున్న కరోనా



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా తీవ్రత తగ్గుతూ వస్తున్నది. గడిచిన 24గంటల్లో కొత్తగా 4,417 కొత్త కేసులు నమోదయ్యాయని కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. వైరస్ కారణంగా 22 మంది ప్రాణాలు కోల్పోగా.. వైరస్ నుంచి 6,032 మంది బాధితులు కోలుకున్నారు.కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం కేసుల సంఖ్య 4,44,66,862కు చేరింది. ఇందులో 4,38,86,496 మంది కోలుకున్నారు. వైరస్‌తో ఇప్పటి వరకు 5,28,030 మంది మృతి చెందారు. ప్రస్తుతం దేశంలో 52,336 యాక్టివ్ కేసులున్నాయని కేంద్రం తెలిపింది. ప్రస్తుతం రోజువారీ పాజిటివ్ రేటు 1.20శాతం ఉందని పేర్కొంది. దేశంలో ఇప్పటి వరకు 213.72కోట్ల కొవిడ్ టీకా డోసులు పంపిణీ చేసినట్లు వివరించింది.

# విశాఖ సమాచారమ్

బుధవారం 7-9-2022


## ఇదేనా మనం కోరుకునే సమాజం!

ఇమ్రాన్ ఖాన్ ఇండియాని పొగిడాడని..

ఇంకో దేశంలో భగవద్గీత చదివారని, మరో దేశంలో సైనికులు శ్రీకృష్ణుడిని కొలిచారని అదేదో దేశంలో చట్టసభలో మన భక్తి గీతం ఆలపించారని.. ఓహ్ రొమ్ము విరుచుకుంటూ ఉప్పొంగిపోవడం.. అందుకు సంబంధించిన వార్తలు..వీడియోలు.. క్లిప్పింగులు..రైటప్పులు తెగ ఫార్వార్డ్ చేసెయ్యడం.. అందులో సగం చదవకుండానే.. చూడకుండానే..!?

ఇదేనా దేశభక్తి.. అదేనా భారతీయ ఉన్నతి.. భరతజాతి పురోగతి.. నిజానికి మనం ఎలా ఉంటున్నాం..మన పిల్లల్ని ఎలా పెంచుతున్నాం.. వారికి ఏం నేర్పిస్తున్నాం..

మనం ఉత్తమ పౌరులుగా మనగలుగుతూ రేపటి పౌరులు మన పిల్లల్ని బాధ్యతాయుతమైన వారిగా తీర్చి దిద్దేందుకు కనీస ప్రయత్నం చేస్తున్నామా..!?

వేసుకుంటూ పోతే ఇలాంటి ప్రశ్నలు ఓ లక్ష..?

ఇప్పుడు అరవై.. డెబ్భై ఏళ్ల వయసులో ఉన్న చాలా మందికే మన సంస్కృతీసంప్రదాయాలపై పూర్తిగా అవగాహన లేని పరిస్థితి..ఇంక వారు పిల్లలకు చెప్పేది ఏంటి.. అయితే వారిలో కనీసం ఆ విషయంలో ప్రయత్నం చెయ్యాలన్న తపన.. పిల్లలకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందించలేకపోతున్నామనే ఆవేదన కనిపించేవి.

ఉమ్మడి కుటుంబాలు ఉన్న రోజుల్లో ఆ వెలితి అంతగా తెలిసేది కాదు. తాతయ్యలు..బామ్మలు.. పెదనాన్నలు.. పెద్దమ్మలు పిల్లల్ని ఒళ్ళో కూర్చోపెట్టుకుని రామాయణ మహాభారత భాగవతాలు చెప్పే ప్రయత్నం చేసేవారు. పనిలో పనిగా కుటుంబ బంధాలు..

చుట్టరికాల విలువ.. పెళ్ళిళ్ళు..పేరంటాలు.. పండగల ప్రాశస్త్యం..ఇత్యాది అవసరమైన సంగతులు వివరించే వారు..ఇప్పుడు అధునికత..ఆ"ధనికత"' పెరిగిపోయి ఆ ముచ్చట కూడా కరవైపోయింది.

కుటుంబాలు చిన్నవై పోయి అనవసర వ్యాపకాలు పెరిగిపోయి పిల్లలు సరైన పెంపకానికి నోచుకోవడం లేదు.

తల్లిదండ్రులు ఎవరికి వారే బిజీ..ఇద్దరూ ఉద్యోగాలు చేయడం..ఎవరికి వారు సొంత సర్కిల్స్ ఏర్పాటు చేసుకోవడం.. టీవీలు..పరాకాష్టగా మొబైల్స్..ఇవన్నీ వాతావరణాన్ని మరింతగా పాడు చేశాయి.పిల్లలకు మంచి విద్య..సౌకర్యాలతో కూడిన జీవితం ఇవ్వాలనే తాపత్రయం తల్లిదండ్రులకు ఎక్కువైపోయి అడిగిందల్లా ఇవ్వడం..నాగరికత పేరిట అవసరానికి మించిన స్వేచ్ఛ.. ఏది కావాలంటే అది అందుబాటులో ఉంచడం పరిపాటైపోయింది.మైక్రో ఫ్యామిలీలు పెరిగిపోవడంతో పిల్లలకు తాతయ్యలు..

నాన్నమ్మలు..అమ్మమ్మలు..బాబాయిలు.. పిన్నిలు.. మామయ్యలు.. అత్తయ్యలు..ఇలాంటి సమీప కుటుంబ బంధువులు కూడా తెలియని శోచనీయ పరిస్థితులు నెలకొంటున్నాయి.

కుటుంబం అంటే అమ్మా..నాన్న..మేమిద్దరం.. అంతే..ఇంక విలువలు తెలిసేదెలా..!?ఈరోజుల్లో మనం చాలా మంది పిల్లల్ని చూస్తున్నాం..ఇల్లు..చదువు..

మొబైల్..ఇదే ప్రపంచం.. రామాయణ..భారతాల గురించి ఎంత మందికి తెలుసు..పెద్దలు చెబుతున్నారా..ఎవరి బిజీ వారిది..!

ఇవి గాక చదువుల విషయంలో పెద్దలే పిల్లల మీద భరించలేనంత ఒత్తిడి పెట్టేస్తున్నారు.వారు చిన్నగా ఉన్నప్పుడే ఐఐటీ అని...అమెరికా వెళ్లిపోవాలని..కార్పొరేట్ చదువులే చదవాలని పెద్దలే లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని పిల్లలపై బలవంతంగా రుద్దేస్తున్నారు.

ఈ పరిస్థితి పిల్లల భవిష్యత్తును ఒక్కోసారి అంధకారంలోకి నెట్టేస్తోంది..

పెద్దల ఆకాంక్షల మేరకు చదవగలిగితే ఓకే.. లేదంటే దుర్వ్యసనాలకు బానిసలైపోవడం.. బ్రతుకులను ఛిద్రం చేసుకుని చివరకు ఆత్మహత్యలకు పాల్పడడం..ఇవీ పరిణామాలు..!

పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా..దృఢంగా పెరిగేందుకు అవసరమైన వాతావరణం కల్పించడం పెద్దల బాధ్యత..పెద్దలు మారితేనే పిల్లలు చక్కగా పెరిగి కనీసం రేపటి తరాలలోనైనా మంచి సమాజాలు ఏర్పడే అవకాశం ఉంటుంది.

## నేషనల్ జర్నలిస్ట్ డే సందర్భంగా పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అవకతవకులను నీతి నిజాయితీలతో ప్రజల ముందు ఉంచుతున్న పాత్రికేయ మిత్రులకు నేషనల్ జర్నలిస్ట్ డే సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కొణతాల వెంకటరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య దేశాల్లో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలగా నిలుస్తున్నారని కానీ నేడు పత్రికల్లో వస్తున్న కథనాలను భరించలేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికల నోరు నొక్కేందుకు జీవోలు తీసుకువస్తున్నారని మీడియాపై నియంత్రణ విధిస్తున్నారని వెంకటరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులపై వారిపై వస్తున్న వార్తలు చూసి భరించలేక దాడులు హత్యలు చేసే స్థాయికి వెళుతున్నారని ఇది ఎంత మాత్రం ఆరోగ్యకరమైన పరిస్థితి కాదని సమాజంలో అరాచకాలు అక్రమాలు అవినీతి బంధుప్రీతి ఆశ్రిత పక్షపాతం మొదలగు విషయాలు పత్రికలకు ద్వారా బహిర్గతం చేయవలసి ఉందని ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన శాసన వ్యవస్థ కార్యనిర్వాహక న్యాయ వ్యవస్థ పత్రికా రంగం నాలుగు స్తంభాలుగా సమాజాన్ని కాపాడవలసిన బాధ్యత వహిస్తున్నారని ఇటీవల కాలంలో కొన్ని రాజకీయ పక్షాలు బెదిరింపులు దాడులకు ఎగబడుతున్నారని దీన్ని నివారించవలసిన ప్రభుత్వం వారికి సహకరిస్తుందని సమాజానికి ఇది ఎంత మాత్రం మంచిది కాదని వెంకటరావు అన్నారు. ఏది ఏమైనా సమాజం కోసం అవినీతి అక్రమాల్ని వెలుగు చూపిస్తున్న పత్రికా మీడియా సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలా పనిచేయాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలా పనిచేయాలని వాసవి క్లబ్ వైజాగ్ క్యాపిటల్ కపుల్స్ ప్రెసిడెంట్ గ్రంధి పద్మ పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, వైశ్య ప్రముఖుడు కల్వకుంట చంద్రసేన గుప్తా జయంతి సందర్భంగా, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్వర్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరుగుతున్న వాసవీ వీక్ సెలబ్రేషన్స్ లో భాగంగా మంగళవారం స్థానిక వాసవి క్లబ్లో విజన్ సీనియర్ జర్నలిస్ట్ యు.వి. రమణమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పత్రికలు, మీడియా బాధ్యత చాలా పెరిగిందన్నారు. జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పనిచేస్తే అందరి మన్ననలు అందుకుంటా రన్నారు. సన్మాన గ్రహీత రమణమూర్తి మాట్లాడుతూ రోజు రోజుకీ పాత్రికేయ విలువలు పాతాళానికి దిగజారుతున్న ప్రస్తుత తరుణంలో, పాత్రికేయ వృత్తిలో నైతిక విలువలు పెంచే విధంగా జర్నలిస్టులు పనిచేస్తేనే సమాజానికి మేలు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వంకాయల సుబ్బారావు, వంకాయల పార్వతి, క్లబ్ జోన్ ఛైర్మన్ మామిడి శివ రామకృష్ణ, క్లబ్ రీజనల్ ఛైర్మన్ వంకాయల జవహర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## భక్తి మార్గమే సకల జీవకోటికి శరణ్యం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** యువత చెడు మార్గం అనుసరించకుండా సన్మార్గంలో నడిపేది ఒక్క భక్తి మార్గమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

శ్రీ వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎగువపేటలో సోమవారం ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన అన్నధానం కార్యక్రమాన్ని గంటా నూకరాజు ప్రారంభించారు. ముందుగా విగ్నేశ్వరునికి పూజలు నిర్వహించిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ సకల జీవకోటిని సన్మార్గంలో నడిపేది, మనుషుల మధ్య ఐక్యతను పెంపొందించేది ఒక్క భక్తి మార్గమేనని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతీ గ్రామంలో నిర్వహించేవిధంగా యువత ముందుకు వచ్చి ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. నేటి సమాజంలో యువత పక్కదారి పడుతున్నారని, దీనికారణంగా వారిని కన్న తల్లిదండ్రులు, కుటుంబం ఆందోళన చెందవలసి వస్తుందని అన్నారు. వినాయక చవితి, దేవి నవరాత్రులు లాంటి ఉత్సవాలు చేయడం ద్వారా ప్రేమ అనురాగం పెరుగుతుందని అన్నారు. ఈ వినాయక ఉత్సవాలు నిర్వహించిన కమిటీ వారికి మరియు అన్నధానం ఏర్పాటు చేసిన సభ్యులకు, దాతలకు నా హృదయ పూర్వక అభినందనలు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎగువపేట గ్రామ పెద్ద వాసుపల్లి గరగయ్య, అల్లిపిల్లి గురువులు ( టాగూరు ), గొరపల్లి సన్యాసిరావు, ఉత్సవ కమిటీ సభ్యులు కారి శ్యామ్ కుమార్, గరికిన నరేంద్ర, అల్లిపిల్లి నరేష్, బర్రి ఎల్లజీ, కారి లోకేష్, గరికిన రాజేష్, పీరుపల్లి నాగరాజు, మట్టా హరీష్, పీరుపల్లి రమేష్, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఏర్పాటైన వినాయక విగ్రహాలను దర్శించుకున్న పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో వినాయక నవరాత్రులు సందర్భంగా 82వ వార్డు విజయరామరాజు పేటలో గ్రామకమిటీ వారుఏర్పాటు చేసిన శ్రీ వినాయకునీ, గవరపాలెంలోని 81వ వార్డులోని కరెంట్ ఆఫీస్ కార్యాలయం వద్ద,ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ లో,గుండాల దగ్గర పార్టీ నాయకులు ఎల్లంకి సత్తిబాబు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ ఆకృతులలో ఏర్పాటైన గణేష్ విగ్రహాలను మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీపీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయరామరాజుపేట గ్రామ కమిటీ పెద్దలు,కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రినాధ్, పార్టీ నాయకులు ఎల్లంకి సత్తిబాబు, దాడి జగన్, ఆకుల నానాజీ, కర్రీ గోపి,దొడ్డి గోపి,పూడి త్రినాధరావు,గుడాల సత్యనారాయణ,నందిన సునీల్, కొణతాల వాసు,తిప్పాన అప్పారావు,కోయిలాడా గణేష్, పిట్ల అప్పల నర్సమ్మ, పిట్ల హరీష్,ఆకుల వెంకట అప్పారావు,రమేష్,దొడ్డి శ్రీను, ముప్పిడి మణికంఠ,కరణం కోటి, మళ్ళ సంతోష్, కర్రీ కళ్యాణ్, కనకరావు,మారిశెట్టి బాలా,పీలా భూలోక నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ శ్రేణులు ప్రతి ఓటరును కలవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని ప్రతి ఓటరును కలవాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ సూచించారు. వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి వంద ఓట్లకు ఒక ఇంచార్జీని నియమిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జీలదే కీలకపాత్ర అని తెలిపారు.ఈ రోజు తుమ్మపాలలో జరిగిన అనకాపల్లి మండలం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో వాలెంటీర్లు పాల్గొంటే ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జీలుగా పనిచేసే ప్రతిఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఓటరు జాబితాలపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకున్ని దర్శించుకున్న వైసీపీ నేతలు కేకే రాజు, బర్కత్ అలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిరి షెల్టర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మద్రిపాలెం జాతీయ రహదారి గ్రీన్ గార్డెన్స్ వద్ద నున్న సంస్థ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన వర సిద్ధి వినాయకుని పూజా మండపాన్ని వైసీపీ ఉత్తర నియెజక వర్గం ఇన్చార్జి కె.కె.రాజు,స్థానిక కార్పొరేటర్ బర్కత్ అలి ,ఇతర నాయకులు సందర్శించి స్వామి వారికి విశేష పూజలు చేశారు .

ఈ సందర్భంగా సిరి షెల్టర్స్ ఎండి పి.దుర్గా కృష్ణ ప్రసాద్.., వారిని శాలువాతో సత్కరించారు.సంస్థ డైరెక్టర్ ప్రసాదుల బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన చేపట్టారు. వరసిద్ధి వినాయకుని సప్తమ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్వామి వారి విగ్రహం ఊరేగింపు అనంతరం అనుపు మహోత్సవం నిర్వహిస్తారు.

## జిల్లాఉత్తమ ఉపాధ్యాయురాలు బివి లక్ష్మిని సత్కరిస్తున్న ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం దిబ్బపాలెం మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని బివి లక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిన సందర్భంగా అనకాపల్లి లో జరిగిన గురుపూజోత్సవంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి సత్కరించారు. కార్యక్రమంలో అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** వార్డులో మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె 11వ వార్డు పరిధిలోని బాలాజీ నగర్, డ్రైవర్స్ కాలనీ, అప్సర కాలనీ ప్రాంతాలలో సుమారు రూ. 45.70 లక్షల వ్యయంతో తారురోడ్డులు మరమ్మతులు చేపట్టేందుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించామని రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సారథ్యంలో ప్రతి వార్డు లోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రతి ఒక్క పేదవానికి అందేందుకు వాలంటరీలు, సచివాలయ వ్యవస్థని స్థాపించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని తెలిపారు. వార్డులో ప్రజలకు కనీస అవసరాలైన త్రాగు నీరు విద్యుత్తు పారిశుద్ధ్యం మొదలైన పనులు పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు , మహిళా అధ్యక్షురాలు పద్మ, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు మోహన్ రావు, సకినా బేగం, సచివాలయం సెక్రటరీలో, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలి కొండ ప్రాంతంలో గణపతి ఉత్సవాలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి కొండవాలు ప్రాంతం లో వినాయక చవితి మహోత్సవాలు అంగరంగ వైభవంగా యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక పందిరి ఆవరణలో దీపారాధన, కుంకుమ పూజలు చిన్న పిల్లలతో సాంస్కృతిక నృత్యాలు తో సందడి చేశారు.

# ఈ డ్రింక్స్ తాగితే.. కొలెస్ట్రాల్ కరుగుతుంది..!



శరీరంలో కణాల అభివృద్ధికి, హార్మోన్ల తయారీకి కొలెస్ట్రాల్ అవసరం. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్, అడ్రినల్ వంటి హార్మోన్ల తయారీలో సహాయపడుతుంది. శరీరంలో విటమిన్ డి ఉత్పత్తికి కొలెస్ట్రాల్ అవసరం. మన శరీరానికి కొలెస్ట్రాల్ అత్యవసరం. మితిమీరితేనే.. ముఖ్యంగా చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువైతేనే ప్రమాదం. దీంతో గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. ఎక్కువగా రక్తంలో ప్రయాణించటం వల్ల గుండెకు, మెదడుకు వెళ్లి ధమనులందు అవరోధం ఏర్పడుతుంది. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువైనట్లు.. ఎలాంటి లక్షణాలు కనిపించవు. కొలెస్ట్రాల్ లెవల్ తీవ్ర స్థాయికి చేరుకున్నప్పుడు.. దాని లక్షణాలు తెలుస్తాయి. ఛాతీ నొప్పి, ఊబకాయం, కాళ్లలో నొప్పి, పసుపు రంగు దద్దుర్లు, చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

అధిక కొలెస్ట్రాల్ సమస్యను దూరం చేసుకోవడానికి.. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే మంచిది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రశాంతంగా నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడి తగ్గించుకుంటే.. కొలెస్ట్రాల్ సమస్య దూరమవుతుంది.

సోయాలో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ సమస్య ఉన్నావారు అధిక కొవ్వు ఉండే పాలు, పాల పదార్థాలకు ప్రత్యామ్నాయంగా సోయా మిల్క్‌ను తాగొచ్చు. సోయా శరీరంలో కొలెస్ట్రాల్ కరగడానికి సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సోయాలో సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. రోజుకు 25 గ్రాముల సోయా ప్రొటీన్ తీసుకుంటే.. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని US ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సిఫార్సు చేసింది.

**టమాటా జ్యూస్..**

శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించేందుకు టమాటా జ్యూస్ సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించేందుకు, లిపిడ్ స్థాయులను పెంచేందుకు టమాటాల్లోని లైకోపీన్ అనే పదార్థం తోడ్పడుతుంది. టమాటాలో ఉండే ఫైబర్, నియాసిన్ కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి.

రెండు నెలల పాటు రోజుకు 280 మిలీ టమాటా జ్యూస్ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు తగ్గుతాయని, ఓ అధ్యయనం వెల్లడించింది. 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉన్న 25 మంది మహిళలపై అధ్యయనం చేయగా.. పాజిటివ్ రిజల్ట్స్ వచ్చాయి.

**ఓట్స్ జ్యూస్..**

ఓట్స్‌లో బీటా-గ్లూకాన్స్‌లో పుష్కలంగా ఉంటాయి. ఇవి పేగులో జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తాయి, పిత్త లవణాలతో సంకర్షణ చెందుతాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒకవేళ ప్యాక్ చేసిన ఓట్స్ డ్రింక్ తీసుకుంటే.. దానిలో బీటా గ్లూకాన్స్ ఉంటేనే కొనండి. ప్యాకెట్ లేబుల్‌పై దానిలో ఉండే.. ఫైబర్ ఇదర పదార్థాలు చూసి తీసుకోండి.

**గ్రీన్ టీ..**

చాలా మందికి ఉదయం గ్రీన్ టీ తాగే అలవాటు ఉంటుంది. గ్రీన్ టీలోని కాటెచిన్స్, ఎపిగాల్లోకాటెచిన్ గాలెట్ వంటి యాంటీఆక్సిడెంట్స్ చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలో సహాయపడతాయి. 2015లో దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు ఎలుకలపై పరిశోధన చేపట్టారు. కాటెచిన్, ఎపిగాల్లో కాటెచిన్ గల్లాటే కలిపిన నీటిని ఎలుకలకు 56 రోజుల పాటు తాగించారు. ఆశ్చర్యకరంగా వాటిలో ఓవరాల్ కొలెస్ట్రాల్ స్థాయి 14.4 శాతానికి తగ్గిపోగా, ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయి 30.4 శాతానికి దిగొచ్చింది.

**కోకోవా డ్రింక్..**

కోకోలో మంచి కొలెస్ట్రాల్‌ను మెరుగుపరచడానికి సహాయపడే ఫ్లేవానాల్స్ పుష్కలంగా ఉన్నాయి. కోకోలో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో తోడ్పడతాయి. డార్క్ చాక్లెట్‌లో కోకో ప్రధాన పదార్థం. మీరు తీసుకునే కోకో డ్రింక్‌లో ఉప్పు మరియు కొవ్వు లేదా చక్కెర జోడించబడకుండా చూసుకోండి. అయితే, కోకోవా డ్రింక్స్ తీసుకునే సమయంలో వాటిలో చక్కెర, ఉప్పు, ఇతర కొవ్వులు లేకుండా చూసుకోవాలి. నెల రోజుల పాటు రోజుకు రెండుసార్లు 450 ఎంజీ ఫ్లేవనాల్స్ తో కూడిన కోకోవా డ్రింక్ తీసుకుంటే ఎల్డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడమే కాకుండా, హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయులను పెంపొందిస్తుంది.

# ఈ ఫుడ్ తింటే ఆరోగ్య సమస్యలు



పోషకాహారం లోపం వల్ల మూత్రపిండ వ్యాధి, లాక్టోస అసహనం, ఉదరకుహర వ్యాధి వంటివి వస్తాయి. ఇవే కాక సరిగ్గా లేని లైఫ్‌స్టైల్, నిద్రసరిగ్గా పోకపోవడం, గుండె జబ్బులకి కారణమయ్యే ఒత్తిడితో ఉన్న వాతావరణంలో, సరైన ఆహారంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమైంది. ఇలా చేయడం వల్ల తగినంత పోషణ అందిస్తుంది.

నాణ్యత, పరిమాణం రెండింటి పరంగా మీ ఆరోగ్యానికి రోజులో ఏం తింటారనేది చాలా ముఖ్యమైంది.తాజా పదార్థాలు, పండ్లు, పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం అంటే హోల్ వీట్ తృణధాన్యాల ఉత్పత్తులు, అలాగే రోజుకి 10 నుండి 12 గ్లాసుల నీరు త్రాగడం కూడా ఆరోగ్యానికి మంచిది. పాల ఉత్పత్తులను తీసుకుంటే తక్కువ కొవ్వు, స్కిమ్డ్ రకాలను ఎంచుకోండి.

మొత్తం ఆరోగ్యాన్ని కాపాడేందుకు తృణధాన్యాలు, మిల్లేట్స్‌పై దృష్టి సారించి ఇంట్లో వండిన భోజనాన్ని మీ డైట్‌లో చేర్చుకోవడం చాలా అవసరం. తినే ఆహారంలో సగం తృణధాన్యాలు ఉండేలా చూడడం మంచిది. బార్లీ, బ్రౌన్ రైస్, బుక్వీట్, మిల్లెట్, ఓట్మీల్, పాప్‌కార్న్, గోధుమపిండి, బ్రెడ్, క్రాకర్లు మీ ఆహారంలో తృణధాన్యాలను చేర్చడానికి కొన్ని మార్గాలు. మిల్లెట్స్ పోషకాహారంలో పుష్కలంగా ఉన్నాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, గుండెజబ్బులు, షుగర్, క్యాన్సర్, ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే సంక్లిష్ట పిండి పదార్థాలు ఫైబర్ ఫుడ్‌లో ఉంటాయి.

ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ కోసం, మంచి నిద్ర, రక్తాన్ని పెంచడానికి, శరీర సరిగ్గా పనిచేయడానికి ఆరోగ్యకరమైన ఆహారం చాలా ముఖ్యం. 30 నుంచి 40 నిమిషాలు నడవడం, యోగా సెషన్, జిమ్, వాకింగ్ అనేవి మీ మానసిక స్థితిని పెంచుతాయి. ఇది నిరాశ, ఆందోళన, యాంక్జైటీ భావాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది మిమ్మల్ని మరింత చురుగ్గా చేస్తాయి. అనేక సమస్యల నుండి మిమ్మల్ని కాపాడతాయి.

రెగ్యులర్ చెకప్స్, మీ ఆరోగ్యం గురించి తెలుసుకోవడం చాలా మంచిది. రెగ్యులర్ చెకప్స్‌తో మీ బాడీలో వచ్చే మార్పుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. సమస్యాత్మకంగా ఉండే అంతర్లీన సమస్యలను గుర్తించడం చాలా ముఖ్యం. దీంతో సమస్యను తగ్గించకోవడమే కాదు హాస్పిటల్స్ బిల్స్ కూడా తగ్గించుకోవచ్చు.

# ఉల్లిపాయతో డయాబెటిస్‌కు చెక్ పెట్టొచ్చు..!



లైఫ్‌స్టైల్ మార్పులు, పని ఒత్తిడి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం ఇతరత్రా కారణాల వల్ల ఈ రోజుల్లో డయాబెటిస్‌తో బాధపడేవారు ఎక్కువ అవుతున్నారు. మన దేశంలో డయాబెటిస్ పేషెంట్స్ సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని ఐసీఎంఆర్ అధ్యయునం తెలిపింది. ప్రస్తుతం 7.40 కోట్ల మంది షుగర్ బాధితులు ఉండగా మరో 8 కోట్ల మంది ప్రీడుయాబెటిక్ దశలో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఒక సారి షుగర్ వ్యాధి వస్తే.. దాన్ని కంట్రోల్ చేసుకోవడం తప్ప, పూర్తిగా తగ్గించుకోలేం. రక్తంలో చక్కెర స్థాయులను కంట్రోల్‌లో ఉంచుకోకపోతే.. తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలంగా రక్తంలో గ్లూకోజు నియంత్రణలో లేకపోతే కంటి సమస్యలు, కిడ్నీ సమస్యలు, నాడులు దెబ్బతినటం, గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మంచి ఆహార శైలి పాటించాలి, రోజూ వ్యాయామం చేయాలి, మందులు తప్పనిసరిగా వేసుకోవాలి, చక్కెర శాతాన్ని తరచుగా పరీక్షించుకోవాలి.

రోజూ ఉల్లిపాయ తింటే రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుందని అమెరికా లోని కాలిఫోర్నియాలో శాన్ డియోగాలోని ఎండోక్రైన్ సొసైటీ నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. టైప్ 2 డయాబెటీస్ రోగులకు ఇచ్చే యాంటీ డయాబెటిక్ డ్రగ్ మెట్‌ఫార్మిన్‌తో పాటు ఉల్లిపాయ కూడా తీసుకుంటే షుగర్ లెవల్స్ 50శాతం వరకు తగ్గే అవకాశం మెరుగ్గా ఉందని ఆ అధ్యయనంలో తేలింది. 'ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ ఇన్‌సైట్స్' జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, ఉల్లిపాయ తింటే.. టైప్-1, టైప్-2 డయాబెటిస్‌లో రక్తంలో చక్కెర స్థాయులు తగ్గతాయి. ఉల్లిపాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది నెమ్మదిగా జీర్ణమయ్యి.. రక్తంలోకి చక్కెర నెమ్మదిగా విడుదల అవుతుంది.

**ఎలా తీసుకోవాలి..?**

షుగర్ పేషెంట్స్ ఉల్లిపాయను ఎలా తీసుకున్నా మంచిదే అని ఫ్యాట్ టూ స్లిమ్ డైరెక్టర్, న్యూట్రిషనిస్ట్, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు. ఉల్లిపాయను కూరల్లో, సూప్‌లో, సలాడ్‌లో, శాండ్‌విచ్‌లలో వేసుకుని ఎంజాయ్ చేయవచ్చని చెప్పారు.

**ఉల్లిపాయ వాటర్..**

డయాబెటిక్స్ ఉల్లిపాయ వాటర్ తాగితే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుందని శిఖా అగర్వాల్ చెప్పారు. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇది డిటాక్స్ డ్రింక్‌లా సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం ఈ డ్రింక్ తాగితే.. ఆరోగ్యానికి మంచిది.

**ఎలా తయారు చేసుకోవాలి..**

ఉల్లిపాయ వాటర్‌ను తయారు చేయడానికి.. రెండు ఉల్లిపాయలు, 1 కప్పు నీళ్లు, 1 స్పూన్ నిమ్మరసం, 1 చిటికెడు రాక్ సాల్ట్ తీసుకోండి. ఇవన్నీ బ్లెండర్‌లో వేసి.. గ్రైండ్ చేయండి. ఆ తర్వాత డింక్‌ను ఎంజాయ్ చేయవచ్చు. ఈ డ్రింక్‌ను ఫిల్టర్ చేయవద్దు. దానిలోని ఫైబర్ కూడా మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**ఇది గుర్తుపెట్టుకోండి..**

ఉల్లిపాయ ఘాటును తగ్గించడానికి, ఉప్పు హెల్ప్ చేస్తుంది. మీకు వద్దనుకుంటే.. ఉప్పు స్కిప్ చేసి కొద్దిగా తేనె యాడ్ చేయండి. ఈ డ్రింక్ షుగర్‌ను కంట్రోల్ చేయడంతోపాటు, ఇమ్యూనిటీని పెంచుతుంది. కానీ, ఈ డ్రింక్‌ను ఎక్కువగా తాగొద్దు.

# మేకప్ వేసుకోవాలంటున్నారా..



పర్ఫెక్ట్ లుక్ పొందడం కోసం మేకప్ టిప్స్ గురించి తెలుసుకోవడం వల్ల చాలా ప్రయోజనం ఉంది. ఫౌండేషన్, కన్సీలర్, ఐ షాడో ప్యాలెట్ వరకూ ఎన్నో రకాల ఉత్పత్తులు ఉంటాయి. వాటిని ఉపయోగించడానికి కొన్ని రకాల ట్రిక్స్‌ను తెలుసుకుంటే ముఖం మరింత అందంగా కనపడుతుంది అని గుర్తుంచుకోండి. పైగా కొన్ని రకాల టిప్స్, ట్రిక్స్ పాటించి మేకప్ చేసుకున్న తర్వాత తేడాను మీరే గమనించుతారు. పైగా మీరు పర్ఫెక్ట్ లుక్‌ని పొందుతారు.

ప్రాపర్ మేకప్ చేసుకుంటే ఫర్ఫెక్ట్ లుక్ అనేది వస్తుంది. ముఖం అంతా తాజాగా ఉండడంతో పాటుగా అందంగా కనబడుతుంది. ఒకవేళ మీకు డార్క్ స్పాట్స్, డార్క్ సర్కిల్స్ వంటివి ఉంటే కన్సీలర్‌తో వాటిని కనబడకుండా చేయవచ్చు. అయితే కన్సీలర్‌ను ఎంపిక చేసుకొనేటప్పుడు మాత్రం తప్పక జాగ్రత్త వహించాలి. మీ స్కిన్ టోన్‌కి బాగా దగ్గరగా ఉండేటువంటి కన్సీలర్ మాత్రమే ఎంపిక చేసుకోండి. ఇలా చేయడం వల్ల డార్క్ సర్కిల్స్ అనేవి కవర్ అవుతాయి.

ఫౌండేషన్ ముఖానికి అప్లై చేసేటప్పుడు మరింత జాగ్రత్తగా చేసుకోవాలి. ఎందుకంటే ఫౌండేషన్ అనేది మీరు కోరుకునే పర్ఫెక్ట్ లుక్‌ని డిసైడ్ చేస్తుంది. మీ అరచేతి వెనుక భాగంపై కొద్దిగా ఫౌండేషన్ తీసుకుని దాన్ని ఫేస్ క్రీమ్‌తో కలిపి కొద్దిగా బ్లెండ్ చేయాలి. ఈ విధంగా బ్లెండ్ చేసిన మిక్సర్‌ని బ్రష్ సాయంతో, స్పాంజ్ సహాయంతో మీ ముఖానికి అప్లై చేయాలి. ఒకవేళ మేకప్ చేసుకోవడానికి సమయం ఎక్కువ లేకపోతే, మేకప్ వేసుకోవాలనే ఆసక్తి లేనప్పుడు చాలా తక్కువ మోతాదులో కన్సీలర్ తీసుకుని బ్రష్ సహాయంతో కళ్ళ కింద, ముక్కు, నోటి దగ్గరలో బ్రష్ సహాయంతో అప్లై చేయండి. అయితే ఈ ప్రాసెస్ అనేది చాలా త్వరగా పూర్తి అవుతుంది.

మేకప్ చేసుకునేవారు ఎప్పుడూ కూడా సరైన ఆర్డర్ పాటించాలి. అదే ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది అని చెప్పొచ్చు. మేకప్ పూర్తయ్యేసరికి మంచి ఫినిష్ వచ్చే విధంగా చేసుకోవాలని గుర్తుంచుకోండి. మేకప్‌తో పర్‌ఫెక్ట్ లుక్ పొందడం కొంచెం కష్టమే. బ్యూటీ ప్రొఫెషనల్స్ అనేవారు మేకప్ చేసేటప్పుడు కళ్ళు, కనుబొమ్మలతో మొదలు పెడతారు. అయితే ఫౌండేషన్‌తో కూడా మొదలు పెట్టడం మంచి పద్ధతే. ఫౌండేషన్, కన్సీలర్‌తో ప్రారంభించి చివరగా పౌడర్ ఉపయోగించాలి. ఈ విధంగా కూడా మీరు పర్ఫెక్ట్ లుక్ సొంతం చేసుకోవచ్చని గుర్తుంచుకోండి. పైగా ఎటువంటి తప్పులు కూడా కనబడవు.

**మల్టీ యూస్ మేకప్ ప్రయత్నించండి :**

మల్టీ యూస్ మేకప్ ప్రాడక్ట్స్, మేకప్ స్టిక్స్ వంటి ఉత్పత్తులు ఈ మధ్యకాలంలో ఎక్కువగా పాపులర్ అవుతున్నాయి. కేవలం కొన్ని ప్రొడక్ట్స్ కొనుగోలు చేస్తే సరిపోతుంది. ప్రతిదీ కొనాల్సిన అవసరం అస్సలు ఉండదు. పైగా సమయం ఎంతగానో ఆదా అవుతుంది. ఇటువంటి ఉత్పత్తులను మీ చేతి వేళ్ళతో మిక్స్ చేసుకుని తక్కువ సమయంలో, సులువుగా ఫేస్ మేకప్ చేసుకోవచ్చు.

చాలా మంది ఎక్కువగా ట్రావెల్ చేస్తూ ఉంటారు. అలాంటి వారికి ఈ స్టిక్ మేకప్ ఖచ్చితంగా అవసరం అనే చెప్పాలి. ఎందుకంటే అన్ని రకాల మేకప్ ఉత్పత్తులను క్యారీ చేయాల్సిన పని అస్సలు ఉండదు. ఎక్కువ శాతం మంది మేకప్ పూర్తిగా చేసుకుంటారు. కానీ ఐ మేకప్ అనేది కొంచెం కష్టం అవుతుంది. అటువంటి వారికి సహాయపడే కొన్ని రకాల ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. వీటిని ఉపయోగించడం సులభం, కేవలం కొంత సమయంలో ఎంతో మంచి లుక్ వస్తుంది.

**లైట్‌గా :**

ప్రతిరోజు, తరచుగా మేకప్ చేసుకునే వారు మీ మేకప్ లుక్‌ను లైట్‌గా ఉంచండి. ఎందుకంటే హెవీ మేకప్ లుక్ అంత సెట్ అవ్వదు. మీటింగ్స్, ఆఫీస్‌కు అటెండ్ అయ్యేవారు పర్ఫెక్ట్ మేకప్ లుక్‌ని పొందాలంటే ఈ టిప్స్, ట్రిక్స్ తప్పకుండా మీరు పాటించాల్సిందే. క్యాట్ ఐ, పర్ఫెక్ట్ వర్క్ మేకప్, బుగ్గలకు కాంటర్ చేయడం వంటివి ఎంతో ప్రొఫెషనల్‌గా ఉంటాయి, పైగా రియలిస్టిక్ లుక్ అనేది వస్తుంది. అయితే అలాంటి లుక్ పొందాలని అనుకుంటే, ఎక్కువగా ఉపయోగించే మేకప్ ప్రాడక్ట్స్‌తో పాటుగా వీటిని చేర్చండి.

టింటెడ్ మాయిశ్చరైజర్, స్పాట్ కన్సీలర్ వంటి ఉత్పత్తులను తప్పక ట్రై చేయండి. ఐ మేకప్ కోసం ఫిల్డ్ ఇన్ బ్రోస్, సాఫ్ట్ బ్రౌన్ ఐ షాడో వంటివి చాలా అవసరం. చీక్స్, లిప్స్‌కు క్రీమ్ బ్లష్, లిప్ కలర్ ఉపయోగిస్తే మరింత లుక్ వస్తుంది. పైగా ఇది ఎంతో లైట్ మేకప్ లుక్ ఇస్తుంది. అంతేకాక మరింత అందంగా ఉంటుంది. ప్రతి రోజు ఆఫీస్‌కు వెళ్లే వారికి ఇదే బెస్ట్ మేకప్ అనే చెప్పొచ్చు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులకు కడుపునొప్పి ఎందుకు వస్తుంది?



మధుమేహం లేదా మధుమేహాన్ని నియంత్రించడం అంత సులభం కాదు. సూచించిన మందులు తీసుకోవడం ద్వారా పరిస్థితిని నిర్వహించడానికి మీరు మీ జీవనశైలిని మార్చుకోవాలి. మధుమేహం ఉన్న వ్యక్తులు వారి గట్‌లో కొన్ని మార్పులను గమనించ వచ్చు లేదా జీర్ణశయాంతర ప్రేగు ఎలా అనిపిస్తుంది, ధ్వనిస్తుంది మరియు ప్రతిస్పందిస్తుంది. కొన్ని సందర్భాల్లో, ఇది కడుపు నొప్పిని కూడా కలిగిస్తుంది.

డయాబెటిక్ కడుపు నొప్పి మీకు డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయినప్పుడు మీ ఆహారాన్ని మార్చుకోవడం మొదటి దశ. పండ్లు, బీన్స్ మరియు కూరగాయలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తరచుగా తీసుకోవడం సిఫార్సు చేయబడింది. ఈ ఆహారాలలోని ఫైబర్ అనవసరమైన కేలరీలను జోడించకుండా మిమ్మల్ని నింపుతుంది మరియు అసాధారణ కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

పీచు పదార్థాలు చాలా ఫైబర్ గ్యాస్ మరియు ఉబ్బరం కలిగిస్తుంది, ఇది కడుపు నొప్పిని కూడా కలిగిస్తుంది. అందువల్ల, అకస్మాత్తుగా మీ ఫైబర్ తీసుకోవడం పెంచడం మంచిది కాదు. కడుపు నొప్పి, గ్యాస్ మరియు ఉబ్బరాన్ని నివారించడానికి మీ తీసుకోవడం క్రమంగా పెంచడం ఉత్తమ మార్గం.

మీరు పప్పులు మరియు పప్పులను నానబెట్టినట్లయితే, నానబెట్టిన నీటిని ఉపయోగించవద్దు. ఇది గ్యాస్ మరియు ఉబ్బరం తగ్గించడంలో సహాయపడుతుంది.

డయాబెటిక్ కడుపు నొప్పికి ఇతర కారణాలు గ్లూకోజ్-తగ్గించే మందులు టైప్ 2 డయాబెటిస్‌లో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి ఉపయోగించే అనేక ప్రిస్క్రిప్షన్ మందులు కూడా మీ ప్రేగులను చికాకుపెడతాయి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం తక్కువ మోతాదుతో ప్రారంభించి నెమ్మదిగా పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

మెట్‌ఫార్మిన్ టైప్ 2 డయాబెటిస్‌కు మెట్‌ఫార్మిన్ సాధారణ ప్రారంభ ఔషధం. ఇది కొన్ని సందర్భాల్లో గుండెల్లో మంట, వికారం లేదా విరేచనాలకు దారితీయవచ్చు. 5 నుండి 10 శాతం మంది ఔషధాన్ని తట్టుకోలేరు మరియు అతిసారం మరియు ఉదర అసౌకర్యాన్ని అభివృద్ధి చేస్తారు. సాధారణంగా, ఔషధం తక్కువ మోతాదులో ప్రారంభించబడుతుంది మరియు అనేక వారాల పాటు అవసరమైన విధంగా పెరుగుతుంది.

ఇంజెక్షన్లు ఇంజెక్ట్ చేయగల ఔషధాల యొక్క కొత్త తరగతి, GLP-1 అగోనిస్ట్‌లు బీటా మరియు విక్టోజా కూడా వికారం మరియు వాంతులు కలిగిస్తాయి. ఇది మోతాదుకు సంబంధించినదని సూచించేవారు అంగీకరిస్తున్నారు. కాబట్టి, నెమ్మదిగా ప్రారంభించి నెమ్మదిగా వెళ్లాలని సిఫార్సు చేయబడింది. GLP-1 అగోనిస్ట్‌లు కడుపుని ఖాళీ చేయడాన్ని నెమ్మదిస్తాయి, ఇది పూర్తిగా నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ప్రజలు అనుభూతి చెందడానికి అలవాటుపడరు మరియు అందువల్ల సుఖంగా ఉండలేరు.

అధిక మరియు తక్కువ రక్త చక్కెర కొన్నిసార్లు చాలా ఎక్కువ లేదా చాలా తక్కువ చక్కెర కడుపు నొప్పికి దారితీస్తుంది. మీకు విరేచనాలు ఆగనివి మరియు మీకు రక్తంలో చక్కెర సమస్యలు ఉంటే, మీరు వెంటనే మీ వైద్యుడిని చూడాలి. ఈ వ్యాసంలో వ్యక్తీకరించబడిన అభిప్రాయాలను వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా పరిగణించరాదు.

## మధుమేహం నియంత్రణ కోసం ఇవి తాగండి..!

ఆధునిక జీవన శైలి కారణంగా చాలా మంది డయాబెటిస్ వ్యాధికి గురవుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్లే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా ఆహారం తీసుకునే క్రమంలో పలు రకాల జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు చక్కెరతో ఉన్న టీని తాగుతున్నారు. దీని వల్ల ఈ సమస్య ప్రాణాంతకంగా మారుతుంది.

ఈ హెర్బల్ టీలు శరీరానికి చాలా మంచిది:

టర్మరిక్ టీ మధుమేహ వ్యాధితో బాధపడుతున్న వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. పసుపులో ఔషధ గుణాలు అధికంగా ఉండడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుంది. అంతేకాకుండా పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇది డయాబెటిక్ పేషెంట్లలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది.



## సెప్టెంబర్ 20.న. జరుగు కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జయప్రదం చేయండి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం తాళ్ల బురిడీ గోచక్క బందలుప్పి పెదగొండపల్లి గ్రామాల్లో సిఐటీయు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో సదస్సులు ఏర్పాటు చేసి కరపత్రం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ వర్కర్స్ స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని అందులో భాగంగా ఈనెల 20వ తేదీన జరుగు కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా జయప్రదం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సిహెచ్ డబ్ల్యు గ్రీన్ అంబాసిడర్లు మధ్యాహ్న భోజన నిర్వహకులు ఫీల్డ్ అసిస్టెంట్లు జి త్రివేణి కే రామలక్ష్మి కే కమల సిహెచ్ లలిత శంకర్రావు వీరస్వామి బలరాం గౌరమ్మ డి లక్ష్మి ఏ ఈశ్వరమ్మ పీ కన్నతల్లి పి రమణమ్మ పాల్గొన్నారు.

## ఆరు రాష్ట్రాలలో జాతీయ వ్యాధి నియంత్రణ కార్యాలయాలకు శంకుస్థాపన

**విజయవాడ, (పీఐబీ):** "వ్యాధుల నివారణ, నియంత్రణ, నిర్వహణలో వ్యాధులపై నిఘా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ దిశగా NCDC-ప్రాంతీయ శాఖలు కీలకమైన భూమిక నిర్వహిస్తాయి. అవి సత్వర నిఘా, త్వరితగతిన గుర్తించడం వంటి వ్యాధుల పర్యవేక్షణతో ప్రజారోగ్య మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహాన్ని అందిస్తాయి, తద్వారా ముందస్తు ప్రయత్నాలను ప్రారంభిస్తాయి. ఆరు రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, త్రిపుర ఉత్తర ప్రదేశ్) నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ శాఖలకు శంకుస్థాపన చేస్తూ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ విషయాన్ని తెలిపారు..

"ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ నాయకత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది. నాణ్యమైన, సరసమైన అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడానికి సహకార సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్న "అరకొరపనుల" నుంచి "సమూల" విధానానికి మార్పు జరిగింది. దేశవ్యాప్తంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రధానమంత్రి దార్శనికత అని డాక్టర్ మాండవ్య తెలిపారు. PM-ABHIM (ప్రధాన మంత్రి- ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్) కింద భారత ప్రభుత్వం రాష్ట్రాల్లో వివిధ ఆరోగ్య మౌలిక సదుపాయాల కోసం రూ.64,000 కోట్లు కేటాయించింది. కోవిడ్19-ప్రస్తుత సమయంలో ఈ మహమ్మారి తిరిగి ఉద్భవిస్తున్న అంటువ్యాధుల ప్రాబల్యతను చూపిందని, స్థానికంగా వ్యాప్తి చెందడాన్ని అరికట్టకపోతే మాత్రమే కాకుండా మహమ్మారిగా కూడా దారితీస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని NCDC శాఖలు సకాలంలో వ్యాధి పర్యవేక్షణ చేసి రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతు ఇస్తాయి. క్షేత్రం నుంచి సేకరించిన సాక్ష్యాల ఆధారంగా సకాలంలో నివారణకి దారితీసే ముందస్తు హెచ్చరికను ఇవి ప్రారంభిస్తాయి, అని మంత్రి ప్రస్తావించారు. రాష్ట్ర శాఖలు న్యూ ఢిల్లీలోని NCDC ప్రధాన కార్యాలయంతో సమన్వయం చేసుకుంటాయి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో డేటా సమాచారాన్ని నిజ సమయంలో సహా శాఖలకు భాగస్వామ్యం చేస్తుంది. %చీజణజ% శాఖలు కూడా ఖచ్చితమైన శాస్త్రీయంగా మద్దతు ఉన్న సమాచారాన్ని సులభంగా వ్యాప్తి చేయడానికి నవీకరించిన మార్గదర్శకాలతో, సకాలంలో లభ్యతను నిర్ధారించడంలో కీలకంగా ఉంటాయి.

ప్రస్తుతం, NCDC ఒకటి లేదా కొన్ని వ్యాధులపై దృష్టి సారించే రాష్ట్రాలలో ఎనిమిది శాఖలను కలిగి ఉంది, వీటిని ఆదినికరించి పునర్నిర్మిస్తారు యాంటీ-మైక్రోబయల్ రెసిస్టెన్స్ (%ూవీ=%), బహుళ-విభాగ కీటక శాస్త్రానికి సంబంధించిన సమగ్ర వ్యాధి నిఘా కార్యకలాపాల కోసం ఆదేశంతో కొత్త శాఖలు జోడిస్తున్నారు.ఈ దిశగా పరిశోధనలు మొదలయ్యాయి.

నేషనల్ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్-NCDC లాబొరేటరీ బ్లాక్ -1, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ NRLని కూడా కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రారంభించారు.

# ఇ- క్రాప్ లో నమోదు కావాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రైతులు ఇ క్రాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. సాలూరు మండలంలో మంగళవారం పర్యటించిన జిల్లా కలెక్టర్ నమోదు పరిస్థితులు తెలుసుకొనుటకు పంట పొలాల్లోకి వెళ్లారు. ఇ క్రాప్ నమోదులో పరిస్థితులను పరిశీలించారు. స్థానిక అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇ క్రాప్ నమోదుకు బుధవారం వరకే గడువు ఉండటంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 12,500 మంది తక్షణం ఇ క్రాప్ చేయించుకోవాల్సిన అవసరం ఉందని వారందరికీ రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సహాయ సహకారాలు అందించి నమోదు అయ్యేటట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఇ క్రాప్ నమోదు కాకపోతే ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ కార్యక్రమాలు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రయోజనాలు కోల్పోకుండా తక్షణం ప్రతి రైతు ముందుకు వచ్చి తమ పంటలను ఇ క్రాప్ నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలని సూచించారు. ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవన నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణాలను మరింత వేగవంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. వైద్య సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలో సిబ్బంది నియమాకునికి అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. మందులు అన్ని ఉండాలని, ప్రతి ఇంట జరుగుతున్న సిడి, ఎన్సిడి సర్వేలో భాగంగా రక్త నమూనాలను సేకరించి పరీక్షించాలని ఆయన చెప్పారు. డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిశు భ్రంగా ఉండి వచ్చే పేషెంట్లకు ఆహ్లాదాన్ని ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన వెంటనే తగ్గిపోతుందనే విశ్వాసాన్ని వారికి కల్పించాలని చెప్పారు. వైద్యులు, సిబ్బంది ప్రేమ పూర్వకంగా పలకరించి వారికి సేవలందించడం వలన త్వరగా ఉపశమనం పొంది తిరుగు ముఖం పట్టగలరని కలెక్టర్ ఉద్భోదించారు. ఆసుపత్రికి వైద్యానికి వచ్చే వారికి సరైనటువంటి మార్గదర్శకం అందించాలని పేర్కొన్నారు. గర్భిణీలు పట్ల మరింత శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు.108 వాహనాల్లో ప్రసవాలు జరగరాదని, గర్భిణీలు ముందుగా ఆసుపత్రికి వచ్చే విధంగా ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ భవనాలు - రైతు భరోసా కేంద్రం , వైయస్సార్ హెల్త్ క్లినిక్, సచివాలయం నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ స్థాయిల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సాలూరు తాసిల్దార్ రామస్వామి, ఎంపీడీవో, వ్యవసాయ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీటి పరిష్కారానికై ఎమ్మెల్యే అలజంగికి ఆర్జీ పెట్టుకున్న గోపాలపురం గ్రామ రైతాంగం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రైతాంగం సాగు చేసుకుంటున్న ఆయకట్టుకు జంఘావతి కాలువ నుంచి సాగునీరు పొందేందుకు మధ్యలో అర్ & బి రహదారి అడ్డుగా ఉన్న మూలంగా తమకు సాగు నీరు అందక చాలా ఇబ్బంది పడుతున్న విశయం ఈరోజు గ్రామ రైతాంగం అంతా కలిసి గ్రామ ప్రతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ ఎంపిడిఓ కార్యాలయం వద్ద కలుసుకుని తమ సమస్యను అర్జీ రూపంలో నివేదించడం జరిగినది. ఎమ్మెల్యే వారి సమస్యను తెలుసుకున్న వెంటనే అర్ & బి శాఖ అధికారులకు సమస్య చెప్పి రైతులు సాగునీరును ఆయుకట్టుకి తరలించేందుకు రోడ్డు కింద పైప్ వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో పాటు లిఖితపూర్వకంగా రైతులు ఇచ్చిన అర్జీని కూడా అర్ & బి శాఖ వారికి పంపించి సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని, రైతుల సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా తమ గ్రామ సమస్య చెప్పిన వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కి గ్రామ నాయకులు, రైతాంగం అంతా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ సభ్యులు బలగ రెవతమ్మా, ఏఎంసి చైర్ పర్సన్ ఏం భాగ్యత్రి, వైస్ ఎంపీపీ ఎస్ జగన్నాథ రావు, పి శంకర్రావు, గ్రామ సర్పంచ్ పెంద స్రవంతి, ఎంపీటీసీ సభ్యులు ఎస్ కృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు పెంద రమణ, ఇట్లా సూర్యనారాయణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నారాయణకు ముందస్తు బెయిల్



ఏపీలో టీడీపీ ప్రభుత్వంలో మున్సిపల్ మంత్రిగా ఓ వెలుగు వెలిగిన నారాయణ విద్యాసంస్థల అధినేత పొంగూరు నారాయణకు వైసీపీ ప్రభుత్వంలో మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్చిన వ్యవహారంలో ఆయనపై సీఐడీ కేసు పెట్టింది. ఈ కేసులో అరెస్టు భయంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. నారాయణ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ అలైన్ మెంట్ అక్రమాల వ్యవహారంలో సీఐడీ నమోదు చేసిన కేసులో నారాయణను అరెస్టు చేస్తారనే వార్తలు వినిపించాయి. ఆయనతో పాటు లింగమనేని ఎస్టేట్స్ అధినేత లింగమనేని రమేష్, రామకృష్ణ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ అంజనీకుమార్ అరెస్టు కూడా తప్పదనిపించింది. అయితే ఈ ముగ్గురు సీఐడీ కేసుపై హైకోర్టును ఆశ్రయించారు. తమను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును కోరారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ముందస్తు బెయిల్ ఇస్తూ తీర్పునిచ్చింది.

అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ వ్యవహారంలో నారాయణ అక్రమాలు చేశారని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది. రోడ్డు మంజూరు కాకుండానే అలైన్ మెంట్ లో అక్రమాలు జరిగాయని వాదించిన ప్రాసిక్యూషన్ కు భంగపాటు తప్పలేదు. దీంతో నారాయణతో పాటు లింగమనేని రమేష్, అంజనీకుమార్ కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రాజకీయ దురుద్దేశంతోనే పిటిషనర్లపై సీఐడీ అక్రమ కేసులు పెట్టిందన్న వారి న్యాయవాదుల వాదనతో హైకోర్టు ధర్మాసనం ఏకీభవించింది.

## గ్లోబల్ అంబాసిడర్లుగా ఉండండి: సీఏలకు గోయల్ పిలుపు

**విజయవాడ, (పీఐబీ):** కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ, జౌళి శాఖల మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న చార్టర్డ్ అకౌంటెంట్లను బ్రాండ్ ఇండియాకు అంబాసిడర్‌లుగా ఉండాలని కోరారు. అమెరికాలోని 6 ప్రాంతాల్లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ)ని ప్రారంభించిన అనంతరం శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

ఐసీఏఐ ఆఫీస్ బేరర్‌లు తమ వృత్తిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషికి మంత్రి అభినందనలు తెలిపారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా శ్రీ గోయల్ తన శుభాకాంక్షలను తెలియజేస్తూ.. రాబోయే 25 సంవత్సరాలు భారతదేశం ఒక శక్తిగా ఎదగడానికి మరియు భౌగోళిక రాజకీయ రంగంలో ఒక ముఖ్యమైన స్థానాన్ని సాధించడానికి చాలా కీలకమైన సమయం అని తెలిపారు. భారతదేశం చేస్తున్న ఈ ప్రయాణంలో ఐసిఏఐ కూడా కీలక పాత్ర పోషిస్తుందని, ఐసిఏఐ వంద అంతర్జాతీయ కార్యాలయాలను కలిగి ఉండే సమయం కోసం తాను ఎదురు చూస్తున్నానని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న చార్టర్డ్ అకౌంటెంట్లు ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నారని నొక్కిచెప్పిన మంత్రి.. చార్టర్డ్ అకౌంటెంట్ ప్రొఫెషనల్స్ సమగ్రతకు సంరక్షకులని అన్నారు. సీఏ సిగ్నేచర్ గురించి గోయల్ ప్రస్తావిస్తూ చిత్తశుద్ధి మరియు నిజాయితీకి గుర్తుగా ఈ సంతకం విలువ సీఏల పనిని మరింత గంభీరంగా మరియు సీరియస్ గా మార్చిందని అన్నారు.

118 సంవత్సరాలలో తొలిసారిగా 2022 నవంబర్‌లో ముంబైలో జరగనున్న 21వ వరల్డ్ అకౌంటెంట్స్ కాంగ్రెస్‌ను ప్రస్తావిస్తూ.. భారతదేశం జీ20 అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు ఇది జరగాలని నిర్ణయించుకున్నట్లు గోయల్ చెప్పారు. దేశాల మధ్య భారతదేశానికి పెరుగుతున్న ఔచిత్యానికి ఇది గుర్తింపు అని ఆయన అన్నారు.

కల్లోల ప్రపంచంలో భారతదేశం సుస్థిర ద్వీపమని తెలిపిన మంత్రి, నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ఒకటని అన్నారు. ద్రవ్యోల్బణంపై భారతదేశ దృష్టిని నొక్కిచెప్పిన శ్రీ గోయల్..2014 నుండి, ద్రవ్యోల్బణం ఆర్బీఐ ప్రాథమిక దృష్టి అని ప్రభుత్వం నిర్ధారిస్తుంది మరియు 2014 నుండి, భారతదేశం సగటున 4.5% ద్రవ్యోల్బణాన్ని చూసింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇది మనం ఏ 8 సంవత్సరాలలో చూసినా కనిష్ట స్థాయి అని తెలిపారు.

నేడు ప్రపంచంలో అనిశ్చిత ద్రవ్యోల్బణం దృష్ట్యా భారతదేశం అత్యంత అనుకూలమైన పెట్టుబడి గమ్యస్థానాలలో ఒకటి మరియు నేడు ప్రపంచానికి ప్రాధాన్యత కలిగిన భాగస్వామి అని మంత్రి అన్నారు. ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా భారత్‌తో తమ భాగస్వామ్యాన్ని మరియు వాణిజ్యాన్ని విస్తరించడానికి ప్రపంచ నాయకులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. మనం ఆస్ట్రేలియా మరియు యుఎఇతో రెండు విజయవంతమైన ఎఫ్‌టిఎలను కలిగి ఉన్నాము మరియు యుకెతో చర్చలు చివరి దశలో ఉన్నాయి. అది బహుశా దీపావళి నాటికి ముగుస్తుందని తెలిపారు.

సులభతర వ్యాపారాన్ని మెరుగుపరచడానికి జీఎస్టీ,ఐబీసీ, డీక్రిమినలైజేషన్ మరియు సమ్మతి తగ్గింపు, భారతదేశానికి వచ్చే కొత్త వ్యాపారాలపై తక్కువ కార్పొరేట్ పన్ను, డివిడెండ్ పంపిణీ పన్నులు మరియు జాతీయ సింగిల్ విండో వంటి మార్పులను మార్చే ఆర్థిక సంస్కరణల గురించి మంత్రి మాట్లాడారు. వ్యాపారం మరియు ఆర్థిక కార్యకలాపాలను విస్తరించేందుకు భారతదేశంలో నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చిందన్నారు

ఐసిఏఈ మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆ సంస్థ సభ్యులకు శ్రీ గోయల్ నాలుగు చర్యలకు పిలుపునిచ్చారు:

తమ అంతర్జాతీయ ఖాతాదారులకు భారతదేశంలో అందుబాటులో ఉన్న అద్భుతమైన పెట్టుబడి అవకాశాలను అందించాలని ఆయన వారిని కోరారు.

ఐసిఏఐలోని ప్రతి సభ్యులను బ్రాండ్ ఇండియాకు అంబాసిడర్‌లుగా ఉండాలని మరియు భారతదేశం అందించే పోటీ ధరలకు అధిక నాణ్యత గల ఉత్పత్తుల సందేశాన్ని వ్యాప్తి చేయడంలో సహాయపడాలని ఆయన కోరారు. భారతదేశం ఎగుమతులను బాగా విస్తరించింది. మనం ఒక శక్తివంతమైన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడిఓపి) చొరవను కలిగి ఉన్నాము మరియు ఆత్మనిర్భర్త మన వృద్ధి తత్వశాస్త్రంలో ప్రధానమైనది అని ఆయన అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐసిఏఐ సభ్యులను వీలైనప్పుడల్లా, ముఖ్యంగా బహుమతి కోసం మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులను ఉపయోగించాలని మంత్రి కోరారు. సబ్కా ప్రార్థన అనే నినాదం ప్రపంచంలోని ప్రతి భారతీయుడికి వర్తిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

గోయల్ భారతదేశంలోని చార్టర్డ్ అకౌంటెన్సీ సంస్థలను ప్రపంచ భాగస్వామ్యాలను అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయి సంస్థలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మన పూర్వీకులు వదిలిపెట్టిన విశ్వాసం, నిజాయితీ మరియు ఉన్నత ప్రమాణాల వారసత్వం, ప్రపంచం మనపై ఉంచిన నమ్మకానికి న్యాయం చేయడానికి ఎల్లప్పుడూ మనకు స్ఫూర్తినిస్తుందని మంత్రి అన్నారు.

# గురు భక్తి

గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః

ఈ శ్లోకం అందరికీ తెలుసు కానీ ఈ శ్లోకం ఎలా పుట్టింది. మొదట ఎవరు పలికారు. ఎందుకు పలికారు.. దాని వెనుక ఉన్న కథ.

పూర్వం కౌత్సుడు అనే పేద పిల్లవాన్ని విద్యాధరుడు అనే గురువు తన ఆశ్రమానికి పిలుచుకు వచ్చి తనకు తెలిసిన అన్ని విద్యలు నేర్పాడు. ఒకసారి గురువు గారు పని మీద కొన్ని రోజులు బయటకు వెళ్ళాడు. గురువు గారు తిరిగి వచ్చేవరకు కౌత్సుడు ఆశ్రమాన్ని చక్కగా చూసుకున్నాడు.

గురువు తిరిగివచ్చిన కొన్ని రోజులకు కౌత్సుడి చదువు పూర్తయింది. కౌత్సుణ్ణి తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు వచ్చారు. కానీ కౌత్సుడు తాను గురువు గారి దగ్గరే ఉంటానని ఇంటికి రానని ఖరాఖండిగా చెప్పి తల్లిదండ్రులను వెనక్కి పంపాడు.

వాళ్ళు వెళ్లిన తరువాత గురువు కారణం అడిగాడు.అప్పుడు కౌత్సుడు ఇలా చెప్పాడు "గురువు గారూ మీరు కొన్ని రోజుల క్రితం బయటకు వెళ్ళినపుడు మీ జాతకం చూసాను.మీరు సమీప భవిష్యత్తులో భయంకరమైన రోగంతో ఇబ్బంది పడతారు. అందుకే మిమ్మల్ని వదిలి వెళ్లలేను." అని చెప్పాడు.

కొన్ని రోజులకు గురువుకి క్షయ రోగం వచ్చింది.ఆ కాలంలో క్షయకు చికిత్స లేకపోవడంతో కాశీకి వెళ్లి దాన ధర్మాలు, పుణ్య కార్యాలు చేయాలని గురుశిష్యులు కాశీకి వెళ్లారు. గురువుగారి రోగం చూసి కాశీ ప్రజలు వీళ్ళను అసహ్యించుకున్నారు. కానీ కౌత్సుడు గురువు గారికి సేవలు చేస్తూనే ఉన్నాడు. ఎంతోమంది గురువు గారిని వదిలి వెళ్ళమని సలహా ఇచ్చినప్పటికీ కౌత్సుడు మాత్రం గురువు గారిని వదలలేదు.

కౌత్సుడి గురు భక్తికి మెచ్చిన త్రిమూర్తులు అతన్ని పరీక్షించాలనుకున్నారు. మొదట బ్రహ్మ మారువేషంలో వెళ్లి గురువుని వదిలేయమని సలహా ఇచ్చాడు. కౌత్సుడు బ్రహ్మ చెప్పిన మాటలు వినలేదు. మరలా విష్ణువు మారు వేషంలో వచ్చి సలహా ఇచ్చినా కూడా కౌత్సుడు వినలేదు. చివరికి పరమేశ్వరుడు వచ్చినా వినలేదు. మెచ్చిన పరమేశ్వరుడు ఏదయినా సహాయం కావాలా అని అడిగాడు. మరెవరూ గురువును వదిలేయమనే సలహా ఇవ్వడానికి రాకుండా కాపలా కాయమన్నాడు.

అతని గురుభక్తికి మెచ్చిన త్రిమూర్తులు ప్రత్యక్షమయ్యారు. కౌత్సుడికి మోక్షం ఇస్తాం అన్నారు. అప్పుడు కౌత్సుడు వారితో నాకు మీ గురించి చెప్పి ఈ రోజు మీరు ప్రత్యక్షం కావడానికి కారణమైన నా గురువే నాకు బ్రహ్మ, నా గురువే నాకు విష్ణువు, నా గురువే నాకు మహేశ్వరుడు. మీరు సాక్షాత్కారం అవడానికి కారణమైన నా గురువే పరబ్రహ్మ అని అర్థం వచ్చేలా ఇలా శ్లోకం చెప్పాడు.

గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః

తన గురువు గారికి మోక్షం ప్రసాదించమని వేడుకున్నాడు. గురు భక్తికి మెచ్చిన త్రిమూర్తులు గురువుగారికి మోక్షం ప్రసాదించారు. ఆనందంతో కౌత్సుడు తల్లిదండ్రుల వద్దకు వెళ్ళిపోయాడు.

ఇదీ ఈ శ్లోకం వెనుక ఉన్న కథ...

కొన్ని ముఖ్య శ్లోకల విలువలు, అర్థాలు అందరము తెలుసుకోవాలి, మనము అందరం మన తరువాత వాళ్ళకి కూడా తెలియజేయాలి.

## ఘనంగా వైకాపా నేత కొత్తపల్లి గిరీష్ జన్మదిన వేడుకలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ రూరల్... వైసిపి యువనేత సీనియర్ నాయకులు జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొత్తపల్లి గిరీష్ జన్మదిన సందర్భంగా రమణయ్యపేట గ్రామ సేవాదళ్ అధ్యక్షురాలు తిరగట్టి లక్ష్మి తన నివాసం వద్ద వైసీపీ రాష్ట్ర కార్యదర్శి లింగం రవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేత లింగం రవి, డీకే వరప్రసాద్ మాట్లాడుతూ సౌమ్య శీలుడు మంచి మనిషి కొత్తపల్లి గిరీష్ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రమణయ్యపేట వైసిపి నాయకులు ఎం శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ ఆఫ్ కోక నాడ రూరల్ అధ్యక్షులు బిందాన సురేష్ మరియు రాయుడుపాలెం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ సంఘటన

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడలో కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై ఏర్పాటు చేసిన ప్రత్యేక విచారణ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి మంగళవారం సంఘటన జరిగిన సమయం వరకు పాఠశాల కార్యకలాపాలను ప్రిన్సిపల్ బి.శేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో మౌలిక వసతులు, పరిసరాల వాతావరణం, విద్యార్థులు పాల్గొన్న పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలు, తాగునీటి వ్యవస్థ తదితరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన చోటుచేసుకోవడానికి కారణాన్ని కచ్చితంగా తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరక్కుండా చూసుకోవచ్చన్నారు. విద్యార్థుల రక్త నమూనాలు, తాగునీటి నమూనాలను ల్యాబ్‌లకు పంపినందున.. నివేదికలు వస్తే కారణాలను అన్వేషించేందుకు వీలవుతుందన్నారు. అదే విధంగా మైక్రో బయాలజీ నిపుణులను పాఠశాలకు పంపి పరిశీలన చేయించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని జీజీహెచ్ వైద్యులు డా. ఎంఎస్ రాజు వివరించారు. పాఠశాలలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్‌కు సూచించారు. సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఆయా విభాగాల పరిశీలనల నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రత్యామ్నాయ పంటలను సూచించండి



**విజయనగరం:** రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలని, వ్యవసాయాధికారులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. సాగునీటి ఎద్దడి నెలకొన్ని ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. సాగునీటి కాలువలను, చెరువులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. వరిపంట కు బదులు అపరాలను సాగుచేయాలని సూచించారు.

గుర్ల, గరివిడి మండలాల్లో కలెక్టర్ సూర్యకుమారి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గుర్ల మండలం గూడెం వద్దనున్న తోటపల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్‌ను కలెక్టర్ ముందుగా పరిశీలించారు. ఈ కెనాల్ ద్వారా సుమారు 6వేల ఎకరాలకు నీరు అందుతుందని, కెనాల్‌లో పూడికలు, పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగిపోయిన కారణంగా నీరు వెళ్లే పరిస్థితి లేదని, తోటపల్లి ఇఇ రామచంద్రరావు వివరించారు. అనంతరం పెనుబర్తి వద్ద తోటపల్లి ప్రదాన కుడి కాలువను కలెక్టర్ సందర్శించారు. ఈ కాలువలో 96.5 కిలోమీటర్లు వరకు మాత్రమే నీరు వచ్చిందని, పూడికలు, పిచ్చిమొక్కల కారణంగా దిగువకు నీరు రావడం లేదని ఇఇ తెలిపారు. కాలువల నిర్వహణకు దాదాపు 8 ఏళ్లుగా నిధులు రావడం లేదని, లష్కర్లు కూడా మంజూరు కాలేదని తెలిపారు. ఫలితంగా గుర్ల, గరివిడి, నెల్లిమర్ల, పూసపాటిరేగ మండలాలకు పూర్తిగా, చీపురుపల్లి మండలానికి పాక్షికంగా సాగునీటి కొరత ఏర్పడిందని ఇఇ వివరించారు.

గరివిడి మండలం శేరిపేట గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా గ్రామంవద్ద తోటపల్లి కాలువపై నిర్మించిన సైఫూన్‌ను పరిశీలించారు. అనంతరం పంటపొలాలను వీక్షించారు. రైతులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. తోటపల్లి కాలువ నుంచి నీరు రాకపోవడంతో, గ్రామంలో ఉబాలు జరగలేదని, నారు ఎండిపోతోందని రైతులు చెప్పారు. కాలువలను బాగుచేయించి, వచ్చే ఏడాదికైనా కాలువల ద్వారా సాగునీరు వచ్చేలా చూడాలని రైతులు కోరారు. తమకు సబ్సిడీపై పెసలు, మినప విత్తనాలను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. తోటపల్లి ప్రాజెక్టు పైన తగినంత వర్షపాతం లేదని, అందువల్ల సాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వానికి నివేదించడంతోపాటు, ఉపాధిహామీ పథకం ద్వారా కాలువల నిర్వహణకు ప్రయత్నం చేస్తామని, వచ్చే ఏడాది నాటికి ఈ సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వర్షాల కోసం ఎదురు చూడకుండా, వరికి బదులు అపరాలు లాంటి తక్కువ నీటి అవసరం గల, ప్రత్యామ్నయ పంటల సాగును చేపట్టాలని సూచించారు. రైతుల విజ్ఞప్తి మేరకు మినప, నల్ల పెసర విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావును, ఏఓ సంగీతను ఆదేశించారు. నీటి ఎద్దడి నెలకొన్ని ప్రాంతాలను తక్షణమే సర్వే చేసి, అవసరమైన విత్తనాలను రైతులకు అందించాలని కలెక్టర్ సూచించారు.

**నానో యూరియాను ప్రోత్సహించండి**

గుర్ల మండలం కెల్ల రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సూర్యకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి, గ్రామంలోని పంటల పరిస్థితిని తెలుసుకున్నారు. ఎరువుల సరఫరా, లభ్యతపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా, సరిపడిన ఎరువులను సిద్దంగా ఉంచాలని ఆదేశించారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించి, దాని వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. గ్రామంలో ఇ-క్రాప్ నమోదు, పిఎం కిసాన్ రిజిస్ట్రేషన్, ఇకెవైసి, భూముల రీసర్వే, ప్రకృతి సేద్యంపై ఆరా తీశారు. పశువ్యాధులపై ప్రశ్నించారు. వ్యాధులు ప్రభలకుండా తగిన ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. నవంబరు నాటికి రైతుభరోసా కేంద్రం భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసిన కలెక్టర్**

కెల్ల జిల్లాపరిషత్ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను స్వయంగా ఆమె రుచి చూశారు. మెనూ, పిల్లల సంఖ్యపై ప్రశ్నించారు. కిచెన్‌షెడ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పదో తరగతికి వెళ్లి, విద్యార్థులతో మాట్లాడారు. వారిచేత పాఠాలను చదివించి, పరీక్షించారు. బాలికలందరినీ సఖి గ్రూపుల్లో చేర్చాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు, కెరీర్ గైడెన్స్ నిర్వహించాలని, వారు లక్ష్యాన్ని సాధించే మార్గాలను సూచించాలని, హెడ్‌మాష్టర్ పైడితల్లిని ఆదేశించారు. ఈ పర్యటనలో గుర్ల తాశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ బి.కల్యాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల రోజుల్లో ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసిన టీటీడీ

**తిరుమల:** బ్రహ్మోత్సవాల రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వీఐపీ బ్రేక్ దర్శనాలు, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనం తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఆర్జిత సేవలు, రూ.300 దర్శన టికెట్లతోపాటు శ్రీవాణి ట్రస్ట్ దాతలు, ఇతర ట్రస్ట్‌ల దాతలకు దర్శన టికెట్లను రద్దు చేసింది. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. గదులకు సంబంధించి 50 శాతం ఆన్‌లైన్‌లో భక్తులు బుక్ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉంచారు. మిగిలిన గదులను ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని వివిధ కౌంటర్ల ద్వారా భక్తులకు కేటాయిస్తారు. అక్టోబర్ ఒకటో తేదీన గరుడసేవ కారణంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రస్ట్‌ల దాతలకు, కాటేజీ దాతలకు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో గదుల కేటాయింపును నిలిపి వేయాలని టీటీడీ నిర్ణయించింది. తిరుమలలో రెండేళ్ల తర్వాత శ్రీవారి బ్రహ్మోత్సవ వాహనసేవలను మాడ వీధుల్లో నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. కరోనా కారణంగా గతంలో రెండు బ్రహ్మోత్సవాలు శ్రీవారి ఆలయంలో ఏకాంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉంది. దీంతో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే అమలు చేయాలని టీటీడీ నిర్ణయించింది.



# ఆ ఆఫ్రికా దేశాన్ని వణికిస్తున్న ఆ వ్యాధి

ఆఫ్రికా ఖండ దేశం జింబాబ్వేను మీజిల్స్ వ్యాధి బెంబేలెత్తిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఈ వ్యాధి వల్ల 700 మంది చిన్నారులు మరణించారు. ఈ మేరకు ఆ దేశ ఆరోగ్య శాఖ వెల్లడించింది. మీజిల్స్ (తట్టు వ్యాధి)తో సెప్టెంబర్ 1న ఒక్క రోజే 37 మంది చిన్నారులు మరణించారు. సెప్టెంబర్ 4 నాటికి జింబాబ్వేలో మొత్తం 6291 కేసులు నమోదైనట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. అయితే రెండు వారాల క్రితం మీజిల్స్ వల్ల 157మంది చిన్నారులు మరణించినట్లు అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇంతలోనే ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా నాలుగు రెట్లుకు పెరగడం ఆందోళనకు గురి చేస్తోంది.

కాగా మీజిల్స్ (తట్టు వ్యాధి) బాధితుల్లో ఎక్కువగా వ్యాక్సిన్ తీసుకోని పోషకాహార లోపం ఉన్న చిన్నారులే ఉంటున్నారని చెబుతున్నారు. మతపరమైన నమ్మకాలతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యాక్సిన్లు వేయించకపోవడమే ఈ దుస్థితికి కారణమని నిపుణులు అంటున్నారు.

మీజిల్స్ తో చిన్నారుల మరణాలు ఎక్కువ కావడంతో వ్యాక్సిన్ను తప్పనిసరి చేసేలా కొత్త చట్టం తీసుకురావాలని జింబాబ్వే యోచిస్తోంది. 6 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు పెద్ద ఎత్తున మాస్ వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. మత పెద్దలు దీనికి సహకరించాలని విన్నవిస్తోంది.



కాగా ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన అంటువ్యాధుల్లో మీజిల్స్ కూడా ఒకటని వైద్య నిపుణులు చెబుతున్నారు. గాలి ద్వారా తుమ్మడం దగ్గడం వల్ల ఇతరులకు సులభంగా మీజిల్స్ వ్యాపిస్తుందని అంటున్నారు. ఈ వ్యాధి సోకిన పిల్లలలో దగ్గు జ్వరం చర్మంపై దద్దుర్లు వంటివి ఉంటాయని పేర్కొంటున్నారు. వ్యాక్సిన్ తీసుకోని చిన్నారులకు ఈ వ్యాధి సోకితే తీవ్ర అస్వస్థతకు గురై మరణించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతుండటం అందరిలో కలవరానికి కారణమవుతోంది.

మరోవైపు మీజిల్స్ (తట్టు వ్యాధి) వ్యాప్తిని నియంత్రించాలంటే 90 శాతం మంది చిన్నారులకు వ్యాక్సిన్లు అందించాలని వైద్య నిపుణులు జింబాబ్వే ప్రభుత్వానికి సూచిస్తున్నారు. కరోనా కారణంగా పేద దేశాలైన ఆఫ్రికా దేశాలన్నీ ఆర్థిక మాంద్యం బారినపడ్డాయి. దీంతో మందులు వ్యాక్సిన్లు కొనుగోలు చేయడం ఆ దేశాలకు తీవ్ర ఆర్థిక భారంగా మారింది. దీంతో ఆఫ్రికా ఖండంలోని పేద దేశాల్లో మీజిల్స్ విజృంభిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గత ఏప్రిల్లోనే హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2.5 కోట్ల మంది పిల్లలు సాధారణ వ్యాక్సిన్లు కూడా వేయించుకోలేకపోయారని ఐక్యరాజ్యసమితికి చెందిన యూనిసెఫ్ జులైలోనే చెప్పడం గమనార్హం. దీనివల్ల చిన్నారులకు ముప్పు పొంచి ఉందని అప్పుడే హెచ్చరించింది. ఇప్పుడు యునిసెఫ్ హెచ్చరించినట్టే జరుగుతుండటం విషాదకరం.

# పూరి జగన్నాథ ఆలయ రత్న భాండాగారంలో అంతులేని శ్రీవారి ఆభరణాలు

**పూరి:** :పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నభాండాగారంలోని అంతులేని శ్రీవారి ఆభరణాలు, బంగారు, వెండి,వజ్ర వైఢూర్యాలు క్షేమంగా ఉన్నాయా? ఖజానాకు సంబంధించిన కీలక తాళం పోయి యాభై ఏళ్లు దాటినా ఇంత వరకు దాన్ని ఎందుకు ఛేధించలేదు?ఈ విషయంపై ప్రభుత్వం ఎందుకు అనుమానస్పద మౌనాన్ని కొనసాగిస్తోంది? శ్రీవారి నిధి ఉన్న గదిలోంచి బుస బుసలు వినిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. అది వేయి పడగల ఆదిశేషునివేనా? అసలు జగన్నాధుని కొలువులో ఏం జరుగుతోంది? దేవుడి ఆస్తులకే మనిషి శఠగోపం పెడుతున్నాడా?అక్కడున్న రహస్యం ఏంటి?అందరినీ కాపాడ్డానికి ఆ దేవుడు ఉన్నాడు. మరి దేవుడి సంపద కాపాడటానికి ఎవరున్నారు? కచ్చితంగా మనిషిని నమ్మడానికి వీల్లేదు. తన సంపదను దేవుడే కాపాడుకోవాలి. ఇదంతా ఎందుకంటే ఒడిషా లోని అత్యంత ప్రాచీనమైన పూరీ జగన్నాథుని దేవాలయంలో అంతులేని శ్రీవారి సంపదలు ఉన్న భాండాగారం గది తాళాల మిస్సింగ్ వ్యవహారం పెద్ద మిస్టరీగా మారింది. తాళాలు ఎలా పోయాయో ప్రభుత్వం చెప్పలేకపోతోంది. ఆలయ కమిటీ ఏమీ తెలీదంటోంది. తాళాలు పోయిన యాభై ఏళ్ల తర్వాత కూడా ఎవ్వరిలోనూ కంగారు లేదు. వాటిని వెతికి పట్టుకోవాలన్న ఆతృత లేదు. పాలకుల వైఖరిని చూసి భక్తులు మండిపడుతున్నారు. దేవ దేవుడి ఆభరణాలు ఉన్నాయా? దిగమింగేశారా? చెప్పండంటూ నినదిస్తున్నారు.

దేశంలోని నాలుగు ప్రధాన పుణ్యక్షేత్రాలు బద్రీనాథ్, ద్వారక, రామేశ్వరం, పూరి. ఈ నాలిగింటినీ కలిపి చార్ ధామ్ ఆలయాలుగా పిలుస్తారు. వీటితో పాటు మన దేశంలో అత్యంత ముఖ్యమైన ఆలయాల్లో ఒకటి ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయం. 12వ శతాబ్ధంలో రాజా అనంత వర్మ చోడగంగదేవ్ హయాంలో ఆలయ నిర్మాణం మొదలై ఆయన మనవడు అనంగ భీమ్ దేవ్ పాలనలో పూజలు మొదలయ్యాయి. శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరాముడి చెక్క విగ్రహాలే ఈ ఆలయంలో కొలువు తీరి ఉంటాయి. కృష్ణుని ఆరాధించే వైష్ణవులకు ఇదే అత్యంత పవిత్రమైన క్షేత్రం.

దేశం నలుమూలల నుంచి నిత్యం వేలాదిగా భక్తులు ఇక్కడకు తరలి వస్తూ ఉంటారు. జీవితంలో ఒక్కసారి అయినా జగన్నాథుని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు పోతాయని భక్తులు నమ్ముతారు.ఇక్కడ నిత్యం దేవ దేవుడికి 56 రకాల ప్రసాదాలతో నైవేద్యాలు పెడతారు. ఈ ప్రసాదాలన్నీ కూడా మట్టి కుండల్లోనే వండుతారు.ఇక ఏటా జూన్, జులై నెలల్లో జరిగే జగన్నాథ రథ యాత్ర ఎంతో ప్రత్యేకమైనది. ఈ యాత్రలో పాల్గొనేందుకు కోట్లాది మంది ఉత్సాహంగా ఉరకలు వేస్తూ మరీ వస్తారు. జగన్నాథుడు అంటే ఈ ప్రపంచానికి నాయకుడని అర్థం. అంటే ముల్లోకాలనూ చల్లగా చూసే విష్ణుమూర్తే అని అర్థం చేసుకోవాలి.ఆధ్యాత్మికంగా ఇంతటి ప్రాముఖ్యత ఉన్న జగన్నాథ ఆలయంలో అర్ధ శతాబ్దిగా ఓ రహస్యం వెంటాడుతోంది. అది అంతు చిక్కని మిస్టరీగా మారి భక్తులను ఆందోళనకు గురి చేస్తోంది. సమాధానం లేని ప్రశ్నలా అందరినీ వేధిస్తోంది. జగన్నాధుని ఆలయం ఆరంభమైన నాటి నుంచి అంటే 12వ శతాబ్ధం నుండి 18వ శతాబ్ధం వరకు ఈ ప్రాంతాన్ని ఏలిన రాజులు దేవ దేవుడికి విలువైన ఆభరణాలు, బంగారం వెండి వజ్ర వైఢూర్యాలు వంటి ఎన్నో కానుకలను భక్తిగా సమర్పించుకుంటూ వచ్చారు.ఈ సంపదలన్నింటినీ శ్రీక్షేత్రంలోని రత్నభండాగారంలోని మూడో గదిలో దాచారు. ఎప్పుడో 1926లో బ్రిటిష్ పాలకులు ఈ రత్నభాండాగారాన్ని తెరిపించినపుడు అందులో 597కి పైగా రక రకాల ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. ఇక్కడి సంపదను వెలగట్టలేమని అప్పటి నిపుణులు ఓ నివేదిక కూడా రూపొందించారు. రత్నాలు, స్వర్ణ కిరీటాలు, ధనుర్బాణాలు, వజ్ర వైఢూర్య, గోమేధిక, పుష్యరాగాలు, కెంపులు, రత్నాలు, పగడాలు లెక్కకు మించి రాశులు రాశులుగా పోసి ఉన్నట్లు గురించారు. రత్నభాండాగారంలోని రహస్యగదిగా పిలుస్తోన్న మూడో గది కింద ఓ సొరంగ మార్గం కూడా ఉందని, దాని ద్వారా వెళ్తే మరిన్ని గదుల్లోకి వెళ్లచ్చని, వాటిలో అంతులేని ధనరాశులు నిక్షిప్తమై ఉండవచ్చని వందేళ్ల క్రితం నాటి నిపుణులు అంచనా వేశారు.

అంతా బానే ఉంది కానీ కొన్నేళ్లుగా ఈ రహస్య గదే పెద్ద మిస్టరీగా మారింది. రత్నభాండాగారంలోని మూడో గదికి మూడు తలుపులు ఉంటాయి. ఒక్కో తలుపుకు ఒక్కో తాళం చొప్పున మూడు తాళాలు ఉంటాయి. వీటిలో ఒక తాళంచెవి గజపతి రాజుల వద్ద ఉంటుంది. మరో తాళంచెవి దేవాలయ పాలనాధికారుల వద్ద ఉంటుంది. ఇక మూడో తాళం ఆలయ ప్రధాన అర్చకుడు భండాగార ఇన్చార్జ్ దగ్గర ఉంటుంది.ఈ మూడు తాళాలు ఉంటేనే ఆ గది తలుపులను పూర్తిగా తెరవడం కుదరదు. రత్నభాండాగారంలోని మొదటి గదిలో దేవుడికి సంబంధించిన ఆభరణాలు ఉంటాయి. పండగలు, పబ్బాలు వచ్చినపుడు ఈ నగలనే తీసి దేవుడికి అలంకరించి పూజలు చేస్తారు. పూజలు ముగిసిన వెంటనే వీటిని తిరిగి ఈ గదిలో భద్రపరుస్తారు. రెండో గదిలోనూ విలువైన వస్తువులున్నాయి. అయితే మూడో గదిని మాత్రం దశాబ్దాలుగా తెరవనే లేదు. ఎందుకు తెరవడం లేదో ఎవరికీ అర్థం కావడం లేదు. మొత్తానికి భక్తులు, ప్రజాసంఘాలు పదే పదే అనుమానాలు వ్యక్తం చేసిన తర్వాత తేలిందేంటంటే ఈ మూడు తాళాల్లో ఒక తాళం కనిపించడం లేదని దేవాలయం ఉండే ప్రాంతానికి సంబంధించిన కలెక్టర్ 2018లో అధికారికంగా రత్నభాండాగారానికి చెందిన మూడో గదికి సంబంధించిన ఒక తాళం పోయిందని అది ఎక్కడికిపోయిందో తెలవడం లేదని ప్రకటించారు. దాంతో ప్రభుత్వంపైనా ఆలయ పాలనా యంత్రాంగం పైనా విమర్శలు వెల్లువెత్తాయి.1964లో చివరి సారి మూడో గదిని తెరిచినట్లు చెబుతున్నారు. ఆ తర్వాత తాళం కనిపించకపోవడంతో తెరవలేదని అంటున్నారు. దీనిపై విపక్షాలు విరుచుకుపడటంతో కొన్నాళ్ల కింద పాలక పక్ష మంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ దేవ దేవుడి ఆభరణాలు కానీ సంపద కానీ ఎక్కడికీ పోలేదని.. పూచిక పుల్ల కూడా ఎవరూ దోచుకుపోలేదని అన్నీ భద్రంగానే ఉన్నాయని వివరణ



ఇచ్చారు.అసలు తాళాలు పోయాయని ప్రకటించిన వెంటనే ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ జస్టిస్ రఘువీర్ దాస్ నేతృత్వంలో ఒక విచారణ కమిటీని నియమించారు. తాళాలు పోవడంలో ఎవరి పాత్ర ఉందో తేల్చడంతో పాటు మొత్తం వ్యవహారంలో ఎవరు బాధ్యులో తేల్చాలని ఆయన ఆదేశించారు. రఘువీర్ దాస్ కమిటీ నెలల తరబడి దర్యాప్తు చేసిన తర్వాత 324 పేజీల నివేదికను సమర్పించింది. అయితే ఇంతవరకు ఆ నివేదికను నవీన్ పట్నాయక్ ప్రభుత్వం బయట పెట్టలేదు. ఆ నివేదికలో ఏం ఉందన్నది మిస్టరీగా మారింది. 1985లో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు ఉన్న రెండు తాళాలతో మూడో గదిలో ప్రవేశించడానికి ప్రయత్నం చేశారు.అయితే రెండు తలుపులు తెరవగానే ఆ గదిలోంచి పెద్ద సంఖ్యలో పాములు ఒకేసారి బుసలు కొట్టినట్లు భయానక శబ్ధాలు రావడంతో భయంతో ఆ తలుపులను తిరిగి మూసివేసి వెనక్కి వెళ్లిపోయారని చెబుతారు. ఆలయం నిర్మించిన నాటి నుండి ఇక్కడ పనిచేసే అర్చకులు, సేవకులు, ఇతర సిబ్బంది కూడా వంశపారంపర్యంగా కొన్ని కుటుంబాల వాళ్లే కొనసాగుతున్నారు.ప్రధాన అర్చకులయితే.. ఓ అడుగు ముందుకేసి దేవాలయ రత్నభాండాగారాన్ని తెరిస్తే దేశానికే అరిష్టం అని హెచ్చరిస్తున్నారు.దేవుడి ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా తలుపులు తెరిస్తే అంతా సర్వనాశనం అయిపోతుందని పెను విపత్తులు తరుముకు వస్తాయని వారు బెదిరిస్తున్నారు.

జగన్నాధుని భక్తితో కొలిచే వారు మాత్రం తమ దేవుడి సంపద భద్రంగా ఉందో లేదో స్పష్టం చేయాలంటున్నారు. మూడో గది తాళాలు ఎలా పోయాయో ఎవరు కొట్టేశారో ఎందుకు తేల్చడం లేదంటూ వారు నిలదీస్తున్నారు. తిరువనంతపురంలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలోనూ నేలమాళిగల్లో అపార ధనరాశులు ఉన్నాయన్న సమాచారంతో కోర్టు ఆదేశాలతో నేలమాళిగలను తెరిచారు. అయితే అందులో ఆరు నేలమాళిగలు ఉండగా అధికారులు కేవలం అయిదు నేలమాళిగలను మాత్రమే తెరిచారు. నిజానికి ఈ ఆరో నేలమాళిగే అన్నింటిలోకీ కీలకమైందని అప్పుడు ప్రచారం చేశారు. ఎందుకంటే మిగతా అయిదు నేలమాళిగలతో పోలిస్తే ఆరో నేలమాళిగ చాలా పెద్దదని ఆలయ సిబ్బంది కూడా చెబుతున్నారు.

ఆరో నేలమాళిగ కన్నా చాలా చిన్నవైన ఇతర నేలమాళిగల్లోనే ఒక లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయంటే ఆరో నేలమాళిగలో దీనికి ఎన్నో రెట్లు ఎక్కువ ధనరాశులు కచ్చితంగా ఉంటాయన్నది వారి వాదన. అయితే అధికారులు మాత్రం ఆరో నేలమాళిగను ఈ రోజుకీ తెరవలేదు. ఆరో నేలమాళిగ ను మూసి ఉంచిన ఇనుప తలుపులపై నాగసర్పం బొమ్మ ఉంది. ఆ తలుపులను నాగబంధంతో బంధించారని ప్రచారం జరుగుతోంది. ఆ నాగబంధాన్ని ఖాతరు చేయకుండా తలుపులు తెరిస్తే మొత్తం లోకానికే అరిష్టమని దేవుడి ఉగ్రరూపం విలయ రూపంలో విరుచుకుపడి మానవాళిని నాశనం చేసేస్తుందని ఆలయ పూజారులు హెచ్చరిస్తున్నారు. ఇక్కడే ఏదో మెలిక ఉందనిపిస్తుందంటున్నారు హేతువాదులు.ఒకే దేవుడికి సంబంధించిన ఒకే గుడిలో అయిదు మాళిగల తలుపులు తెరిస్తే ఏమీ కానిది ఆరో మాళిగ తెరిస్తేనే ఏదో అయిపోతుందని అనడంలో అర్థం ఏముందని వారు నిలదీస్తున్నారు. అయితే భక్తుల మనోభావాలు దెబ్బతీయకూడదన్న సున్నితమైన ఆలోచనతో ఆరో నేలమాళిగ తెరవకూడదని నిర్ణయించేసుకున్నారు.

పూరీలోని జగన్నాథుని ఆలయంలోనూ కీలకమైన మూడో గదిలోనే లెక్కకు మించిన ధనరాశులు ఉన్నాయని అంటున్నారు. ఈ ధనరాశులకు కాపలాగా లక్షలాది పాములే ఉఏనేన్నాయా? లేక వేయి పడగల ఆదిశేషుడే విష్ణుమూర్తి సంపదకు కాపలాగా ఉన్నాడా? అన్నది అర్థం కావడం లేదు. పాముల బుస బుసలు మాత్రం వినిపిస్తున్నాయని అధికారులు అన్నారన్న ప్రచారంలో ఎంత వరకు నిజముంది? వెంటనే ఆ గది తెరిస్తే ప్రళయం వచ్చి అందరూ కొట్టుకుపోతారని పూజారులు హెచ్చరించడం దీనికి కొనసాగింపా? అన్నది తెలియాల్సి ఉంది.అసలు నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉంది? కొందరు భక్తులు అయితే మూడో గదిలోని విలువైన ఆభరణాలు, సంపదలను రాబందులు తన్నుకుపోయి ఉంటాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంలోని పెద్దల అండదండలు ఉన్నాయి కాబట్టే మూడో గది తాళాల గురించి కానీ రఘువీర్ దాస్ కమిటీ నివేదిక గురించి కానీ ప్రభుత్వం మాట్లాడ్డం లేదని వారంటున్నారు.మూడో గదిని ప్రజల సమక్షంలో తెరిస్తే నిజా నిజాలు బయటకు వస్తాయని ప్రజాసంఘాల నేతలు అంటున్నారు.

అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో ఆరో నేలమాళిగ తరహాలోనే పూరీ జగన్నాథ ఆలయంలోని కీలకమైన ఈ మూడోగది మిస్టరీ కూడా ఎప్పటికీ వీడకపోవచ్చునని కొందరు మేథావులు అంటున్నారు. పాలకులు మాత్రం ఏమీ అనడం లేదు. ఆలయ సిబ్బంది కూడా బెల్లంకొట్టిన రాయిలా మాట్లాడ్డం లేదు. భక్తులు మాత్రం దేవుడికి అపచారం జరిగిందని బాధపడుతున్నారు. అది దేశానికి ఏ మాత్రం మంచిది కాదని ఏ క్షణంలో ఏం ముంచుకు వస్తుందోనని వారు భయపడుతున్నారు. ఇక నిజా నిజాలు వెలికి తీసి దోషులకు శిక్షపడేలా చేయాల్సింది ఆ జగన్నాథుడే. ఆయనే కద జగన్నాటక సూత్రధారి. తన ఆస్తులను ఎవరు కొట్టేశారో పట్టుకుని బోనులో పెట్టాల్సింది దేవుడే ఇక.భక్తుల మనోభావాలను అడ్డుపెట్టుకుని దేవుడి సంపదలు కొల్లగొడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆధ్యాత్మిక వాదులు హెచ్చరిస్తున్నారు. వెలకట్టలేని అపార దేవుడి సంపదకు రక్షణ కల్పించాల్సిన పాలకులు ఘోరంగా విఫలమయ్యారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిజానిజలేంటో వెలుగులోకి తీసుకురావాలని వారు పట్టుబడుతున్నారు.

## డిసెంబర్ 2022 నాటికి దక్షిణ భారతదేశంలో 600 కొత్త హోటళ్లు మరియు హోమ్‌లు ప్రారంభించనున్న ఓయో

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్లోబల్ హాస్పిటాలిటీ టెక్నాలజీ మేజర్, ఓయో తన ప్లాట్‌ఫారమ్‌లో దక్షిణ భారతదేశంలో హోటళ్ల మరియు హోమ్‌లను (స్టోర్ ఫ్రంట్స్) గణనీయంగా పెంచుకోవాలని యోచిస్తోంది. వ్యాపారం మరియు లీజర్ ప్రయాణ విభాగాలు రెండింటిలోనూ ఈ ప్రాంతంలో బలమైన బుకింగ్ ట్రెండ్‌లతో ప్రోత్సహాన్ని అందుకుంటూ, ఇక్కడి నుంచి వారానికి దాదాపు 35 హోటల్‌లను అనుసంధానం చేసుకోవాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రస్తుతం, ఓయో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మరియు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సుమారుగా 1350 ప్రాపర్టీలను నిర్వహిస్తుండగా, ఈ ప్రాంతంలో తన స్టోర్ ఫ్రంట్‌లను 500-700 వరకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

భారతదేశంలో ఓయో-పవర్డ్ స్టోర్ ఫ్రంట్‌లు 2019లో సగటు కన్నా 1.5 నుంచి 1.9 రెట్లు ఎక్కువ ఆదాయాన్ని గడించాయి.

ఓయో దృష్టిసారిస్తున్న ఒక కీలకమైన విభాగంలో దేశీయ ప్రయాణం అగ్రస్థానంలో ఉంది.కంపెనీ ప్రస్తుతం భారతదేశంలోని అనేక నగరాల్లో 4 బై ఓయో, 5 బై ఓయో, ఓయో రూమ్‌లు, టౌన్‌హౌస్ ఓక్, టౌన్‌హౌస్ తదితరాలతో పాటు మధ్యతరహా నుంచి ప్రీమియం బ్రాండ్‌ల వరకు అనేక రకాల బ్రాండ్‌ల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది.

తన బ్రాండ్ విస్తరణలో భాగంగా, ఓయో దక్షిణ భారతదేశంలో తన సైనేజ్ వ్యూహాలను పటిష్టం చేయడం ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుచుతూ, హోటళ్లను సులభంగా నావిగేట్ చేయడం, బ్రాండ్ ఉనికిని పెంపొందించడం మరియు దాని ప్యాట్రన్ల ఆదాయాన్ని పెంచుకునేందుకు వారికి సహాయం చేస్తోంది.

## గోడ కూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంటి నిర్మాణం జరుగుతుండగా గోడకూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన స్థానిక తగరపువలసలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం తగరపువలస గణేష్ థియేటర్ దగ్గర ఒక ఇంటి నిర్మాణం కోసం భీమునిపట్నం,బ్యాంకు కాలనీకి చెందిన ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు వచ్చారు. అయితే మంగళవారం ఇంటి నిర్మాణం లో భాగంగా ఇద్దరు నిలబడి పనిచేస్తున్నారు. మల్లేటి రమణ (50) కింద కూర్చుని పనిచేస్తున్నారు. అయితే గోడ కడుతుండగా సిమెంట్ పోల్ నిలబెట్టి పనిచేస్తుండగా, గోడ కూలి, సిమెంట్ పోల్ కూడా మల్లేటి రమణ మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి భార్య,ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రీసర్వేతో పక్కా రికార్డులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రీ సర్వే మూలంగా పక్కా రికార్డులు రూపొందుతాయని, భూమి కొలతల విషయంలో గతంలో ఏమైనా లోపాలు ఉన్నట్లయితే సరిదిద్దడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. మంగళవారం ఆమె కసింకోట మండలం లో పర్యటించారు. తాసిల్దార్ కార్యాలయంలో రీసర్వే రికార్డులను పరిశీలించారు. చిన్న పొరపాటైనా జరుగకుండా సర్వే పక్కాగా జరగాలన్నారు. ఇప్పటివరకు జరిగిన రీసర్వే పై అధికారులు ఉద్యోగుల తో సమీక్షించారు. తరువాత వెదురుపర్తి గ్రామానికి వెళ్లి రైతులతో మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వే చేసిన భూమి వివరాలు ప్రదర్శించారా, సర్వే పనులు ఎలా ఉన్నాయి అని అడిగారు. సర్వే పనులు సంతృప్తిగా ఉన్నాయని , భూమి వివరాలు పెట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్ నాయుడు, సర్వే, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన బిజెపి కో ఆర్డినేటర్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయులు దినోత్సవం పురస్కరించుకుని బిజేపి భీమిలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో భీమిలిలో వున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రెయ్యి ఆదయ్య , జయంతి రాధా కుమారి , క్రోతు ఇందుమతి, పి రాజేంద్ర ప్రసాద్ వర్మ , లచ్చుబుగత కనకేశ్వరరావు ఇంటికి వెళ్ళి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారికి షాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి భీమిలి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బడే విజయ్ కుమార్, 3వ వార్డు కో ఆర్డినేటర్ బూర అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

# ప్రతీ సచివాలయానికి రూ. 20 లక్షలు నిధులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రతీ సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ .20 లక్షలు మంజూరు చేస్తొడని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ చెప్పారు. మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సభ్యులు చెట్టి పాల్గుణతో కలిసి ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడి ఓలతో. సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకుగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అమలు చేసి గ్రామాల్లో సమస్యలు గుర్తింది వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి జారీ చేసిన జి.ఓ a12365° పొందు పరిచిన నిబంధనలు వివరించారు . తాగునీరు , మురుగు కాలువలు, విద్యుత్ సదుపాయాలు , కల్వర్టు నిర్మాణాలు , సిసి రోడ్లు పనులు నిర్వహిలపడానికి అంచనాలు తయారు చేసి గడప గడపకు మన ప్రభుత్వం పోర్టల్ లో నమోదు చేయాలన్నారు . స్థానిక శాసన సభ్యులు సూచనల మేరకు ప్రాధాన్యాతా పనులను చేపట్టాలన్నారు . అరకు శాసన సభ్యులు శెట్టి పాల్గుణ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో 27 గ్రామ సచివాలయాలను సందర్శించానన్నారు . ప్రతీ గ్రామంలోను మురుగుకాలువలను , విద్యుత్ సదుపాయాలు తాగునీరు , సిసి రోడ్లు, కల్వర్టుల అడుగుతున్నారన్నారు. గడప గడపకు కార్యక్రమానికి అధికారులు హాజరు కావడు లేదని పి ఓ దృష్టికి తీసుకుని వచ్చారు . కార్యక్రమంలో అధికారులు ఉంటేనే సమస్యలు పరిష్కారు అవుతాయన్నారు. అధికారులు సమస్వయంతో గిరిజన సమస్యల పరిష్కరించాలన్నారు . ఈ కార్యక్రమంలో గిరిజన సక్షేమశాఖ ఇ ఇకె . వేణుగోపాల్ , పచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్ , నియోజవకవర్గం పరిధిలోని ఎపిడి ఓలు , ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగవంతం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ అన్నారు. గ్రామసర్పంచులు , అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని చెప్పారు . మంగళవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో హుకుంపేట, జి.మాడుగుల మండలాల పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, సర్పంచులతో ప్రాధాన్యతా భవన నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో 212 గ్రామ సచివాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు . నిర్మాణపు పనులకు 2977 మెట్రిక్ టన్నుల సిమెంటు అవసరమైతే , 2300 మెట్రిక్ టన్నుల సిమెంటు సరమా చేసామన్నారు . నేటికి రూ .104 కోట్ల మేరకు బిల్లులు ప్రభుత్వం చెల్లించిందన్నారు . సర్పంచులు హయాంలో జరుతున్న భవన నిర్మాణాలపై సర్పంచులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు . భవన నిర్మాణాలపై అధికారులకు ఎంత బాధ్యత ఉందో , స్థానిక ప్రజా ప్రతినిధులకు అంతే బాధ్యత ఉందన్నారు . భవన నిర్మాణాలకు సర్పంచులు సహకరించాలని చెప్పారు . ప్రజాభి ప్రాయం ప్రకారం 54 % భవనాలు నిర్మించాలన్నారు . ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్ , డి ఇలు , ఎంపిడి ఓలు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , జి.మాడుగుల , హుకుంపేట సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



**పాడేరు/చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం నాడు ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై సాయంత్రం మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. డిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ కె మనోహర్, మండల ప్రెసిడెంట్ యు.వి రమణ అలాగే అల్లూరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి సింహాచలం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను మండల విద్యాశాఖ అధికారికి అందించారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను తెలిపారు. అందులో ముఖ్యంగా పాఠశాల విద్య, విద్యాపరిపాలనా సంస్కరణలు, విద్య పరిపాలనలో విధానపరమైన సమస్యలు, సాంకేతిక పరికరాలు పంపిణీ, ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు, జీఓ 84-85-117ల రద్దు వంటివాటిపై మెమోరాండం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్య పరిపాలనా సంస్కరణలలో భాగంగా తీసుకొచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు 84-85-117 లు రద్దు చేయాలని, విద్య పరిపాలనలో అనసరమైన సాంకేతిక పరికరాల ఏర్పాటు నిర్వహణలో డివైజెస్ పంపిణీ చేయకుండా ఉపాధ్యాయుల పైన నిర్వహణా భారం మోపడం సరైనది కాదని, ఉపాధ్యాయులు తమ సొంత ఫోన్లలో యాప్లు నిర్వహించాలని టీచర్లను బలవంతం చేయటం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగకరమని, ఫేషియల్ రికగ్నిషన్ యాప్ వంటి వాటివల్ల వ్యక్తిగత సమాచార భద్రత, గొప్యతలకు గ్యారెంటీ లేదని వాపోయారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయకుండా కేవలం ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయులకే ఎంఈఓ, డిఐఈటి, డిప్యూటి ఇ.ఓ. పదోన్నతులు లేదా ఎఫ్.ఎ.సి లుగా అవకాశమీయడం వంటి చర్యలు లక్షలాది ఉపాధ్యాయుల సర్వీసు ప్రయోజనాలకు భంగకరంగా డి.టి.ఎఫ్. భావిస్తున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పలు సంస్కరణలు విద్యారంగ భవిష్యత్తును ఆందోళనకరంగా మార్చాయని, ఈ సమస్యల పరిష్కారం కొరకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా సమస్యలు పరిష్కరించకపోవడంతో డి.టి.ఎఫ్. రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయ దినోత్సవం రోజున నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.

తమ న్యాయమైన డిమాండ్లైన ప్రభుత్వ ఉత్తర్వులు 84-85-117లు రద్దు చేయాలని, పాఠశాల నిర్వహణలో అవసరమైన సాంకేతిక (డివైజెస్) పరికరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఉన్నత పాఠశాలలో డివైజెస్ నిర్వహణకు సిబ్బంది నియామకం మరియు ప్రతిపాఠశాలకు హైస్పీడ్ నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉపాధ్యాయుల వ్యక్తిగత ఫొన్లను విద్యా పరిపాలనకు వినియోగించరాదని, ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానము రద్దుచేసి, ఉపాధ్యాయుల హాజరు కొరకు బయోమెట్రిక్ డివైజెస్ పంపిణీ చేయాలని కోరారు. ఇప్పటికే పాఠశాలలో వున్న బయోమెట్రిక్, ఐరిష్ డివైజ్లలకు హైస్పీడ్ నెట్ సౌకర్యం కల్పించాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ అములు చేసి అన్నీ యాజమాన్యాల (ప్రభుత్వ, స్థానిక సంస్థల, టి.డబ్ల్యూ (గిరిజన సంక్షేమ)) ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ ప్రాతిపదికన ఎం.ఇ.ఓ., డిప్యూటీ ఇ.ఓ., డి.ఐ.ఇ.టి., జె.ఎల్, పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత విశాఖకు సింగర్ మల్లికార్జున సహకారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**విశాఖ వాస్తవ్యులైన సినీ నేపథ్య గాయకులు మల్లికార్జున విశాఖ అభివృద్ధికి సహకరిస్తూ స్వచ్ఛ విశాఖ అనే పాటను సంగీత స్వరకల్పన చేసి జివిఎంసి కి అందించి నందుకు కమిషనర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం విశాఖ నగారానికి విచ్చేసిన మల్లికార్జునను కమిషనర్ ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ వాస్తవ్యులు, విశాఖ నగార అభివృద్ధికి సహకరిస్తున్నందుకు అభినందనీయమని, ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి 3 మాసాలు పూర్తి అవుతందని ఆయనకు వివరించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో విశాఖ నగర ప్రజల సహకారం మరవలేని దన్నారు. నగరంలో ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా ప్రత్యామ్నాయ వస్తువుల బాట పట్టడం సంతోషదాయకమన్నారు. ప్రముఖ సినీ నేపద్యగాయకులైన మల్లికార్జున మన విశాఖ వాస్తవ్యులు అవ్వడం, నగరాన్ని అభివృద్ధి కొరకు మీ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున కు దుస్సాలువాతో జ్ఞాపికను అందించారు.

అనంతరం సినీ నేపథ్య గాయకుడు మాల్లికార్జున మాట్లాడుతూ విశాఖ నగరంలో పుట్టి, విద్యను ఇక్కడే అభ్యసించానని, విశాఖ నగరం ఎప్పుడు వచ్చినా అభివృద్ధి చెందుతూ రూపు రేఖలు మారుతున్నాయని, నేను పుట్టిన విశాఖ నగరానికి స్వచ్ఛ విశాఖ అనే పేరుతొ పాట పాడేందుకు అవకాశం ఇచ్చినందుకు కమిషనర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్లాస్టిక్ విడనాడి ప్రత్యామ్నాయ వస్తువులే వాడాలని విశాఖ నగరంలో పర్యావరణ హితమైన వస్తువులు విరివిగా లభిస్తున్నాయని, పూర్వం ప్లాస్టిక్ లేనప్పుడు ప్రత్యామ్నాయ వస్తువులే వాడేవారని ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. నా సేవలు ఎప్పుడూ ఈ విశాఖ నగరనికి అందించడానికి సిద్దంగా వున్నానని తెలిపారు. అనంతరం నగర మేయర్ ను మర్యాదపూర్వకంగా కలసి ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలలో ఉచిత ప్రవేశాలు అమలు చేయాలి

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 సెక్షన్ 12(1) C అనుసరించి 2022-23 విద్యా సంవత్సరం నుండి జిల్లాలోని అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1 వ తరగతి ఉచిత ప్రవేశాలు అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించినట్లు, జిల్లాలో 15 పాఠశాలలకు 27 మంది విద్యార్థులు సీట్లు కేటాయింపబడినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జాబితా లిస్టు ఈ దిగువ తెలిపిన వెబ్ సైట్ https://cse.ap.gov.in/CSE/ నందు వివరములు పొందుపరచడం జరిగినద న్నారు. ప్రైవేటు స్కూల్స్ లో అప్లై చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పైన తెల్పబడిన వెబ్ సైట్ ఓపెన్ చేసి చూసుకోవాలని, తే: 05.09.2022ది నుండి తే: 12.09.2022ది లోగ సంబంధిత పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము జరుగునట్లు సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్ ను కోరడమైనదన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు మొబైల్ ద్వారా సమాధానము ఇవ్వబడునని, ఎవరైనా ఆయా తేదిలలో అడ్మిషన్ కాకపోయినచో వారి అడ్మిషన్ అర్హత కోల్పోవుదురు. అడ్మిషన్ సమయంలో పాఠశాల యాజమాన్యం ఎంపిక కాబడిన విద్యార్థిని విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలించవలసినదిగా ఆదేశించినట్లు తెలిపారు.మరియు అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వారు ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం-2009 లో 12(1) C అమలు ద్వారా ప్రవేశము పొందిన అందరు విద్యార్థులకు ప్రభుత్వం వారు కల్పించు సదుపాయములము సమానంగా పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు, యునిఫారం, తదితరములు అన్నియు SOP (Standarc_Operating Procedure) ను అనుసరించి తప్పక అమలు చేయాలని తెలిపారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

1) ప్రకటన నం.: eT-East-WAT-28-2022, తేది: 30.08.2022
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్/విజయనగరం అధికార పరిధి క్రింద 30.09.2023 తో ముగిసే కాలానికి ఆర్వి లైన్ పై దొంకినవలస (EX) నుండి గొట్లం (IN) మధ్యన కి.మీ 426/33 నుండి కి.మీ 465/35 వరకు & దుసి (EX) నుండి ఆలమంద (EX) మధ్య కి.మీ. 762/0 నుండి కి.మీ. 831/0 వరకు సెక్షన్‌లో పి.వే పనులకు జోనల్ కాంట్రాక్ట్
పని సుమారు వ్యయం (రూ): 3,97,58,445.96, బయానా: (₹) : 3,48,800.00

2) ప్రకటన నం.: eT-East-WAT-29-2022, తేది: 30.08.2022
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో మెయిన్ లైన్ పై సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ ఈస్ట్/ వాల్తేరు సెక్షన్ క్రింద 9.184 టీఆర్ కిమీ పొడవుకు పీఎస్‌సి 60 కి.గ్రా స్లీపర్లు మరియు ఎస్‌హెచ్ 60 కి.గ్రా 90 యుటిఎస్ రైల్స్ తో ప్రతి కి.మీ కి 1540 నంబర్ల వంతున 52 కి.గ్రా స్లీపర్ల పై గల ప్రస్తుతం ఉన్న 52 కి.గ్రా యుటిఎస్ రైల్స్ పూర్తి ట్రాక్ రెన్యువల్ (సెకండరీ)
పని సుమారు వ్యయం (రూ): 2,73,73,064.63, బయానా: (₹) : 2,86,900.00

3) ప్రకటన నం.: eT-East-WAT-30-2022, తేది: 30.08.2022
పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ ఈస్ట్/ వాల్తేరు అధికార పరిధి క్రింద దుసి - పెండూరు సెక్షన్ మధ్య అప్ లైన్ పై ప్యాచ్ లలో కి.మీ 756.47 నుండి కి.మీ 762 & డౌన్ లైన్ పై 8.70 టీఆర్ కి.మీ అనగా కి.మీ 756.50 నుండి కి.మీ 762.00 వరకు పొడవుకు జియోటెక్స్‌టైల్ & జియో గ్రిడ్ ఉపయోగిస్తూ కట్ అండ్ ఫిల్ విధానం ద్వారా ట్రూ ఫార్మేషన్ ట్రీట్‌మెంట్.
పని సుమారు వ్యయం (రూ): 9,88,42,881.13, బయానా: (₹) : 6,44,200.00

4) ప్రకటన నం.: eT-East-WAT-31-2022, తేది: 30.08.2022
పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ ఈస్ట్/ వాల్తేరు అధికార పరిధి క్రింద తిలారు - ఉర్లం సెక్షన్ మధ్య అప్ లైన్ పై ప్యాచ్‌లలో కి.మీ 734.00 నుండి కి.మీ 736.00 & డౌన్ లైన్ పై 6.05 టీఆర్ కి.మీ అనగా కి.మీ 729.62 నుండి కి.మీ 737.35 వరకు పొడవుకు జియోటెక్స్‌టైల్ & జియో గ్రిడ్ ఉపయోగిస్తూ కట్ అండ్ ఫిల్ విధానం ద్వారా ట్రూ ఫార్మేషన్ ట్రీట్‌మెంట్.
పని సుమారు వ్యయం (రూ): 6,86,45,026.11, బయానా: (₹) : 4,93,200.00

పని పూర్తి చేయాల్సిన కాలం: 12 (పన్నెండు) నెలలు (అన్ని టెండర్లకు)
టెండరు ముగింపు తేది మరియు సమయం: 27.09.2022న 1500 గం.లకు (అన్ని టెండర్లకు)
సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్‌లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును. పై ఇ-టెండరు ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభిస్తుంది.
గమనిక: కాబోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 15 (పది హేను) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg.)/ వాల్తేరు
PR-456/N/22-23


## లఘుచిత్రం పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం రంగస్థల విభాగం విద్యార్థులు సమర్పించు 'శాంపిల్' లఘుచిత్ర పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. యూనివర్సిటీ విద్యార్థులు చిత్ర పరిశ్రమలో రాణించడం, ఉన్నత స్థానాలకు వెళ్లడం జరుగుతోందన్నారు. వర్సిటీ పరంగా విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అదించడం జరుగుతుందన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు లక్ష్మీ నగర్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో సహవితరాంధ్ర ప్రదేశ్ పోషకాహార మానోత్సవాలు మద్దిలపాలెం సెక్టార్‌లో జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ విచ్చేసిన అనంతరం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు కిషోర్ బాలికలు బాలింతలు అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు.

## భవనాల నిర్మాణంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కశింకోట మండలంలో చింతలపాలెం, జెడ్.తుని,ఈ చౌడువాడ గ్రామాలలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణంలో అధికారులు, కాంట్రాక్టర్లు అలసత్వం వహిస్తే సహించేది లేదని, పనులు ఎందుకు నిలుపుదల చేసారు. తక్షణమే పనులు మొదలు పెడతారాలేదాఅని ప్రశ్నించారు. రేపటినుండి పనులు మొదలుపెట్టే బాధ్యత అధికారులు అన్నారు. ఈ క్రాఫ్ట్ నమోదు విధానాన్ని స్వయంగా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.హౌసింగ్ నిర్మాణాలు ఎందుకు పూర్తి కావడం లేదుఎన్ని ఇప్పటి వరకు పూర్తి చేసారు.వివరాలు తెలుసుకున్నారు. రిజిస్ట్రార్ పరిశీలించారు.ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, సర్పంచులు సచివాలయం సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు లక్ష్యం మీద దృష్టి పెడితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ అన్నారు. ఐటిడి ఏ అందిస్తున్న ఎన్ ఐటి జెఇఇ, నీట్, లాసెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా నిర్దేశించుకోవాలన్నారు. శిక్షణకు ఎంపికైన విద్యార్థులు , తలిదండ్రులతో మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణకు జంబ్లింగ్ విధానంలో రెండంచెల పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు . రాత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేసామన్నారు . 2022-23 విద్యా సంవత్సరంలో వంద గిరిజన విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామన్నారు . గత ఏడాది 90 మంది విద్యార్థులకు శిక్షణ అందించామని చెప్పారు . ఒక్కొక్క విద్యార్థిపై సుమారు రూ .50 వేలు ఐటిడి ఏ నిధులు ఖర్చుపెడుతున్నామన్నారు . జె ఇ ఇ కి 50 మందికి నీట్లో 30 మందికి లాసెట్లో 20 మందికి శిక్షణ అందిస్తామన్నారు . రాజస్థాన్ కోట విద్యా సంస్థ నుండి స్టడీ మెటీరియల్ సేకరించి విద్యార్థులకు సరఫరా చేస్తామన్నారు . ఐఐటి , నీట్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ల్యాప్టాప్లు పంపిణీ చేస్తామన్నారు . సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థులు సకాలంలో శిక్షణా సంస్థకు చేరుకునేలా తలిదండ్రులు బాధ్యత వహించాలన్నారు . ఈ 8 తేదీ నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఎంపికైన విద్యార్థులు 7 వతేదీ నాటికి మారిక వలస శిక్షణా సంస్థకు చేరుకోవాలన్నారు .

ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం ఐటిడి ఏ ఆధ్వర్యంలో శిక్షణ పొంది గత ఏడాది జె ఇఇ , నీట్ , లాసెట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రాజెక్టు అధికారి శాలువాలు కప్పి సత్కరించారు . జె ఇ ఇ ప్రవేశ పరీక్షలో 40 మందికి శిక్షణ ఎ ఇస్తే 38 మంది ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు . వీరిలో పి.శ్యామ్ ప్రసాద్ 96.45 పర్సంటైల్ సాధించారు . ఎ . ఇమ్మానియేల్ ( 91.45 ) కె . బాలరాజు ( 86.41 ) , ఎం . లోకేష్ ( 81.65 ) ఎన్ . మహేష్ ( 77.15 ) , పి . ఆనంద్ ( 76.78 ) , పి.బలరాం ( 75.85 ) , బి . నగేష్ ( 75.71 ) , వి . చంటిబాబు ( 70.71 ) , కె . ప్రసాద్ ( 70,71 ) , కె . వినోద్ ( 70.21 ) పి.దేవరాజు ( 69.89 ) , పి.సునీల్ కుమార్ ( 65.99 పర్సంటైల్ ) సాధించారు . లాసెట్ ఎస్ బాబూరావు , 93 పర్యాంకు , డి . సంజయ్ 145 , వి.దుర్గారావు 147 , కె . సుభాష్ 157 , కె . జగదీష్ 180 ర్యాంకులను సాధించారు . ఉపాధ్యాయులకు సన్మానం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యా పురస్కారాలు అందుకున్న పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు , ఉపాధ్యాయులు సి.హెచ్ . బాల క్రిష్ణలను ఐటిడి ఏ తరుపున శాలువా కప్పి సన్మానించారు . %ూ% ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ . కొండల రావు , మారిక వలస కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ . శివ ప్రసాద్ , గురుకులం ప్రిన్సిపాల్ డా . ఎన్.జి. కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాత్రికేయుడు శ్రీధర్



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** నాలుగు దశాబ్దాల పాత్రికేయ వృత్తిలో నిబద్ధతతో నిజాయితీగా పనిచేసిన ఎస్టీజి శ్రీధర్ యువ పాత్రికేయులకు ఆదర్శప్రాయులని ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు అన్నారు. ఆయన ప్రతి పాత్రికేయునితో ఎంతో సన్నిహితంగా, ఆత్మీయంగా ఉండేవారని చెప్పారు. ఇటీవల కరోనా కారణంగా మృతి చెందిన ఎస్టీజి శ్రీధర్ సంతాప సభ విజయవాడ ప్రెస్ క్లబ్లో సోమవారం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ కరోనా కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 130 మంది వరకు జర్నలిస్టుల వరకు మృతి చెందడం బాధాకరమన్నారు. కరోనాతో మృతి చెందిన పాత్రికేయులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.ఐదు లక్షల పరిహారాన్ని అందించాలని ఆయన కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అర్బన్ అధ్యక్షులు చావా రవి, సీనియర్ పాత్రికేయులు ఎస్టీజి శ్రీధర్ అత్యంత సన్నిహితులు గరికపాటి రవికుమార్, జయరాం శ్రీధర్, సీనియర్ ఫొటోగ్రాఫర్ సిహెచ్ విజయభాస్కరరావు, డెక్కన్ క్రానికల్ ప్లాంట్ యూనియన్ నేత యాదల శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, దారం వెంకటేశ్వరరావు, జి రామారావు, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై పూర్తి స్థాయి అవగాహనతో మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం 5వ సర్వసభ్య సమావేశం ఈరోజు మండల సమావేశం మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో జరగగా అధ్యక్షులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమావేశంలో పాల్గొనడం జరిగినది. సమావేశంలో ప్రధానంగా అన్ని శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించగా ప్రధానంగా రెవిన్యూ, వ్యవసాయం, వైద్య, పంచాయతీ రాజ్, ఎన్ఆర్జీఈఎస్, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికారులు మండల ప్రగతికి సంబంధించి నివేదికలు సభాముఖంగా వినిపించగా, సభ్యులు అడిగిన పలు అంశాలపై అధికారులు వివరణ ఇచ్చారు. మండలంలో ప్రగతిపథంలో ఉన్న పలు అభివృద్ధి పనులు అన్నీ కూడా సత్వరం పూర్తి అయ్యేలా మండల అధికారులు, ప్రజా ప్రతినిదులు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చడానికి అంతా సమన్వయం చేసుకుని పని చేయాలని ఎమ్మెల్యే వారికి ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న అధికారులు అంతా కూడా పూర్తి స్థాయి పక్కా సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని అప్పుడే సభలో సభ్యులు కానీ తాను కానీ అడిగిన ప్రశ్నలకు సరి అయిన సమాచారం అందించ గలరు అని, ఇకపై జరిగే సమావేశాల్లో పూర్తి సమాచారంతో తప్పకుండా రావాలని సూచించారు. అలానే ప్రజా ప్రతినిధులు అంతా సభకు విచ్చేసి ముందుగానే తమ గ్రామ స్థాయి సమస్యలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించుకుని ఈ సమావేశంలో వాటిని సభ దృష్టికి తీసుకు వచ్చినట్లు అయితే వాటికి తప్పక పరిష్కారం చేసి చూపవలసిన బాధ్యత అధికారులపై ఉంటుంది అని తెలిపారు. ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన ప్రతీ సమస్యకు పరిష్కారం చూపడం సభ ఉద్దేశం కనుక ప్రజా ప్రతినిదులు అంతా కూడా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా రైతులు పండించే ప్రతీ ఏకరా కూడా ఈ క్రాప్ చేయించాలి అని అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధుల బాధ్యత తీసుకుని చేయించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ సభ్యులు, మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ సభ్యులు బలగ రెవతమ్మా, ఏఎంసి చైర్ పర్సన్ ఏం భాగ్యశ్రీ, వైస్ ఎంపీపీ ఎస్ జగన్నాధ రావు, పి శంకర్రావు, అయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, ఎంపిడిఓ, ఈఓపిఆర్డి, వివిధ శాఖల అధికారులు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ లో కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం



విద్యా ర్థులకు కంటి వైద్యంపై వివరిస్తున్న డాక్టర్ సుపర్ణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేత్ర వైద్యం , కంటి సంరక్షణ పై గత రెండు నెలలుగా నాయుడుతోట లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వరుసగా విద్యా ర్థులకు అవగాహనా కార్య క్రమాలను నిర్వ హిస్తూ వస్తుంది. అందులోభాగముగా ఈ రోజు ఎంవీ పి కాలనీ లోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో చదువుతున్న 200 విద్యా ర్థులకు ఆరోగ్య వంతమైన కంటి వైద్యం, సంరక్షణ పై తీసుకోవలసిన జాగ్రత్తలు చిన్న పిల్లల కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ సుపర్ణ సవివరముగా వివరించి విద్యా ర్థులలో వున్న అపోహలను తొలగించారు .

మేనేజింగ్ ట్రస్టీ & గ్రూప్ సీఈఓ శ్రీమతి కే.బి.ఎ. మణిమాల సత్య సాయి విద్యా విహార్ యాజమాన్యా న్ని అభినందిస్తూ .విద్యా ర్థులు ఇటువంటి వైజ్ఞానిక అవగాహనా సదస్సులో పాల్గొన్నందుకు అభినందనలు తెలిపారు.

# ప్రతీ విద్యార్థి ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉన్నత విద్యా మండలి సూచించిన ఎల్ఎంఎస్ పోర్టల్‌లో ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. మంగళవారం ఏయూ సెనేట్ మందింరలో అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియలో విద్యార్థులకు అవసరమైన సహకారం, మార్గదర్శకం సంబంధిత కళాశాలల యాజమాన్యాలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ విద్యార్థికి ఇంటర్న్‌షిప్ కల్పనచేసే దిశగా పనిచేస్తోందని, దీనిని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. ఇంటర్న్‌షిప్ ప్రతీ విద్యార్థికి తప్పనిరసి చేయడం జరిగిందన్నారు. కళాశాలలు కోర్సుల వారీగా తమ విద్యార్థుల సంఖ్యను గుర్తించి, వెంటనే ఎల్ఎంఎస్ పోర్టల్‌లో వారి విరవాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెండు రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. విద్యార్థిని అనువైన ఇంటర్న్‌షిన్‌ను అందించడం జరుగుతుందన్నారు. ముందుగా విద్యార్థి తనకు అనువైన ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసికి యూనియన్ బ్యాంక్ క్లాత్ బ్యాగులు వితరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనకు వివిధ బ్యాంకులు ముందుకు రావడం అభినందనీయమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరక్టర్ కె. నటరాజ్ కమిషనర్ ను కలిసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి ప్లాస్టిక్ నిర్మూలనకు చేస్తున్న కృషికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ముందుకు వచ్చి, ప్లాస్టిక్ నిర్మూలన లో భాగంగా 5 వేల క్లాత్ బ్యాగులు అందించేందుకు ముందుకు వచ్చారని, ముందుగా ఒక వెయ్యి క్లాత్ బ్యాగులను ప్రస్తుతం అందించారని, మిగిలిన 4 వేలు క్లాత్ బ్యాగులు, బ్యాంకు కు వచ్చిన ఖాతాదారులకు అందించాలని సూచించామని తెలిపారు. అందరి కృపతో విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఈ సందర్భంగా మీ వద్దకు వచ్చే ఖాతాదారులకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించి క్లాత్ బ్యాగులను ఉపయోగించేలా చూడాలని విజ్ఞప్తి చేసారు.

అనంతరం బ్యాంకు రీజనల్ డైరెక్టర్ మాట్లాడుతూ జివిఎంసి కమిషనర్ వారి విన్నపం మేరకు ప్లాస్టిక్ నిర్మూలనకు మా వంతు కృషి చేస్తామని మా బ్యాంకులోను, మా వద్దకు వచ్చే ఖాతాదారునకు ప్లాస్టిక్ ఫ్రీ అవగాహన కల్పిస్తామని కమిషనర్ కు హామీ ఇచ్చారు.

## దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్మించి నిర్వహణ చేపట్టుటకు పలు సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎం. కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు సేవలు అందుబాటులోకి తెచ్చుటకు ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయుటకు జిల్లా పర్యవేక్షణ కమిటీని స్థాపించామని అన్నారు. పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి,నోడల్ ఏజెన్సీని ఎంపిక చేయుటకు ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు, రెడ్ క్రాస్ వంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. దరఖాస్తులు ఈనెల 8వ తేదీలోగా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు, వయోవృద్ధుల శాఖ, పార్వతీపురం కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. పూర్తి వివరాలకు www.socialjustice.gov.in వైబ్సైట్, 9441416375 ఫోన్ నెంబర్ కు సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో వివరించారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.